ఆంధ్రభూమి

స్థాపితము ౧౯౩౭

సాలుచందా 1-8-0

సంపాదకుడు

ఆంధ్ర శేషగిరిరావు, బి.

సంచిక :

అగష్టు, 1938.



ఆంధ్రరాష్ట్ర రాయబారానికి: వర్కింగుకమిటీ వారి వా

చక్ర ... తాతాచార్యు
...తి ముద్రపడింది. ద్రాక్షారం భీ
శ్వరుడి సన్నిధిలో ... సమ
ంధ్రజాతి ... దింపారు.
ఇక ... ఆడగడానికి వీలు
ు, అట్టులు ... ఆందోళన
యడానికి వీలులేదు. చింతలాకే
ను, గుటకలుకుకూడ ఆజ్ఞ.
కాంగ్రెస్ వర్కింగుకమిటీకి సం
ర్ణస్వాతంత్ర్యం వచ్చేవరకు, అది
ంతు కరుణించి ఇచ్చేవరకు ఆం
లిక్కి రాష్ట్రం రాదు, లేదు. అ
వచ్చేవరకు ... వాస్య అగ
పినట్లు ఆజ్ఞ ఐంది.
ఆంధ్రులకు ఆంధ్రులు అరవల
ంగులకు మడుగులొ త్తవలసిం
అరవలకు దాస్యంచేయవలసిం
అరవలు పనిచినపనువు చేయా
సిందే.
ఇక ఈరాతికుండకు మనం ఇనుప
ు ఉపయోగి స్తేకాని మనకు
ష్ట్రంరాదు. మననాయకమణి
ంవరపు రామదాసుపంతులు
ఉపదేశంకూడా ఇట్టిదే.
వర్కింగుకమిటీ- ఉత్తర హిం

దూదేశీయుల ప్రాబల్యంగల వర్కిం
గుకమిటీ— అప్పటికీ, ఇప్పటికీ,
ఎప్పటికీ దక్షిణహిందూదేశపు సమ
స్యలపట్ల వుదాసీనంగానే వున్నది,
వుంటున్నది, వుంటుంది. ఆంధ్రుల
ప్రత్యేకరాష్ట్రవాంఛ తీవ్రతను ఆ
కమిటీ ఆకళించలేకపోయింది.
ఇంతవరకు కాంగ్రెస్ నునమ్మి ఆం
ధ్రులు రాష్ట్రవిషయంలో వుదా
సీనులయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్
నమ్మకంగా ఆంధ్రులరాష్ట్రవాంఛ
ను ఆమడలదూరానికి నెట్టింది.
మధ్యమాగాణంలో భాషావై
షమ్యం కాంగ్రెస్ ప్రతిష్టను ప్రభ్ర
ష్టమొనర్చినా కాంగ్రెస్ పార్లమెం
టరీ కమిటీవారుకాని, వర్కింగుక
మిటీవారుకాని కళ్లు తెరిచినట్లులే
దు. జడివానలో తడుస్తూవున్నా
గుడిసెకప్పే ప్రయత్నం వారుచేయ
కుండావుండడం విచిత్రంగావుంది.
ప్రత్యేకరాష్ట్రనిర్మాణం కావా
లంటే లండన్ లో భిక్షసాగించాలి.
అట్టిభిక్ష వర్కింగుకమిటీవారి భ్రు
గువుకి తగిందికాదు, సరే, అంగీకరి
ద్దాం. అంగీకరించి వారి ఆజ్ఞాదృఢ

సంయమితశుంఠ ద్వేగులం జౌదా
జౌతూనే దేపటిబడ్జెట్టులో న
తెనుగుజిల్లాల ఆదాయవ్యయపట్టి
విడతీయమని అడుగుదాము. ఇ
విడతీయడానికి లండన్ లో భిక్ష
గించవలసినపని లేదు, వర్కింగుక
టీవారి భ్రుగువు భంగించుకో
సిందీలేదు. వర్కింగుకమిటీవా
తమతా బేదారైన రాజాజీకి
చిన్న తాఖీదు పంపి స్తేచాలు—
ధ్రాబడ్జెట్టు పృథక్ చేయమని
ఇప్పుడు మనప్రయత్నం అం
ఈపనికోసం లగ్నంకావాలి, ఇ
డు ... సాధనఅంతా ఈలక్ష్యం
సం సాగుబడికావాలి. ఈచిన్న
రికకూడా తృణీకరింపబడుతుం
అప్పుడు ఆంధ్రులకు కాంగ్రెస్
ను, శాసనసభలతోను సంబంధ
వుండి ప్రయోజనంలేదు. కాం
వారు వానిని వదలి లేచిరావాలి
రేపు మద్రాసులో సమావే
ముకానున్న ఆంధ్రమహా
షయంలో ఆంధ్రులకి ఈవిధమై
చేవగల కర్తవ్యాన్ని వుపదేశిస్తు
దని నమ్ముతున్నాము.

ఉపమా కాళిదాసస్య అన్నట్లు ఉపమా రాజగోపాలస్య అని అనిపి

ఆచారి ప్రధాని ఉపమాలంకారాలు

మన మంత్రిమాణిక్యాలు ఆంధ్రదేశయాత్రలో ఆయా ప్రదేశాలలో దొర్లించిన ఉత్కృష్టమైన ఉల్లకట్టు ఉపమానాలు—వాటికి ఒకానొక ఆంధ్రపుత్రుడు ఇచ్చిన వివరణాలు, చేసిన విశేషార్థాలు.

ఉపమాలంకారప్రియత్వంలో మన ప్రధాని

*

కడపలో

విధవరాలైన తల్లి

'మీరు నావద్దకువచ్చి నాసలహా కోరితే పోలీసువారుకూడా నావద్దకువచ్చి సలహా కోరుతారు. మీలోమీరు ఒకరితో ఒకరు పోట్లాడుకుంటే తనబిడ్డల పోట్లాటల్నిగురించి తల్లి ఏవిధంగా చింతిస్తుందో ఆవిధంగానే నేనూ మీతగాదాలగురించి చింతించవలసి వుంటుంది. బిడ్డలు తగాదాపడ్డప్పుడు వారిలోఎవరిది తప్పో ఎవరిదిఒప్పో తల్లి తేల్చలేదు. తల్లి తల్లి అవుతుందేకాని జడ్జిమాత్రం కాజాలదు. తండ్రివుంటే తల్లి జడ్జిఅవుతుంది. కాని నాబిడ్డలకి తండ్రిలేదు. పూర్వం యూనిట్లలో తండ్రి వుండేవాడు. తల్లి అప్పుడు బిడ్డల్నిపోట్లాడుకోనిచ్చేది. కాని ఇప్పుడు నేను విధవరాలైనతల్లిని. నా బిడ్డలు ఒకరితోఒకరు పోట్లాడుకోవడం —ప్రజలు పోలీసులతోను, పోలీసులు ప్రజలతోను పోట్లాడుకోవడం— నేను చూడలేను. మంచిమాటలు చెప్పి ఉభయులూ కలిసికట్టుగా వుంచేటందుకు ప్రయత్నిస్తాను.'

కాని ఒకసందేహం. తల్లి విధవగాలు అయితేమాత్రం తనయుల్ని పోలీసులికి అప్పగిస్తుందా? ఇంతకీ ముండపెంచిన పిల్లలు ముక్కుతాడులేనియెద్దు అవుతారనే ముతకసామెత ఈఉపమానం విన్నాక జ్ఞాపకంరాకుండా వుంటుందా?

*

బళ్లారిలో

హనుమంతుడు

'విశ్వాసం, స్తుతి హనుమంతుడి చేత సముద్రం దాటించగలిగాయికాని అతనితో సీతను రప్పించలేకపోయాయి. నేను మీయొక్క ఎడతెగనిసహాయమును, సానుభూతిని అర్థిస్తున్నాను.ఏమంటే అందువల్ల సీతనుతీసుకువచ్చే సేతువుని కట్టకలుగుతాను. ఈపదిమాసాలుగా నేనుగంతి సీతనుచూశాను. కాని ఆమెరావడానికి నిరాకరించింది. సీత హనుమంతుడితో రావడానికి నిరాకరించినట్లే స్వరాజ్యం ట్రిక్‌వల్ల రావడానికి నిరాకరిస్తుంది. గాలిపాటు పనిఅవడానికి, రావణ కుంభకర్ణాదుల బలం తెలుసుకోడానికి రాముడు ఓర్పుతో వేచివుండవలసివచ్చింది- ఇది అంతా తనభార్యను తాను తెచ్చుకోడానికే. మీవికాని తుంగభద్రాజలాన్ని మీకు తేవడా.

గా ఓర్పుతో

గా వుండమ

తాను. వాళ్ళు హనుమంతుడు స వుండివాడని చెప్పలేదు. అతడు డానికి సత్యాగ్రహం గొప్పదనిపి అ చెప్పారు. కాబట్టి అతడు గంతిన

అయితే ఒకసందేహం. రాముడి సీతనే రాముడిదగ్గరకు అహానుమం తీసుకురాలేకపోతే ఆంధ్రులది క చెప్పే తుంగభద్రాజలాన్ని ఈహనుమంతుడు ఆంధ్రులకి తేగలుగుతాడా? తెచ్చె మనస్సుంటే కడపలో 'ఇప్పుడు దత్తమండలాల్లో కావలసింది తుంగభద్ర ప్రాజక్టుకాదు. కాలువలోనుంచి ఒకరైతు ఎక్కువనీటిని తీసుకొంటే, మరొకరైతు కు కోపంవస్తుంది. అప్పుడతన్ని చంపవచ్చును. చివరకు మీకుసౌఖ్యం కలుగదు.' అని ఎందుకు చెబుతాడు?

*

అనంతపురంలో

కుండలబస్తా మోసేవాడు

'కాంగ్రెసుప్రభుత్వం గోనెసంచీవంటిది. ఆగోనెసంచిలో అఫీషియల్ కుండలు, కాంగ్రెస్‌కుండలూ వున్నాయి. ఆ అఫీషియల్ కుండలు, కాంగ్రెస్‌కుండలూ ఒకదానితోఒకటి డీడిక్కొట్టుకుంటే ఆకుండలన్నీ బ్రద్దలుఅవుతాయి. కుండలతోనిండిన గోనెసంచీ నాబుజంమీద వుంది. అనగా నేనుదానిని మోస్తున్నాను. మీరునాకు ఆసరాఅయితే ఈకుండల బస్తా నేను సునాయాశంగామోస్తాను.'

ఆంధ్రరాష్ట్రవిషయంలో ఇండియకార్యదర్శికి ఏమిప్రాశారో ఆవిషయం కుండబ్రద్దలుకొట్టినట్లుగా ఈకుండలబస్తా మోసే ఆసామీ మొదట్లోనే చెప్పివుంటే

ఇప్పుడు చేసిన కుండల్లో గచ్చ ...ంతు చేసివుండకనే పోదురు.

యపర్రులో

...ర్యైన కణ్వుడు

మా ...రైను అత్తవారింటికిపంపే పో... నేను చాలాచోట్ల చెప్పినాను. ...రైను మంచివరుణ్ణి కూర్చడానికి ...ప్పన్న దేశాలూ తిరగవచ్చు. కొం... తాకట్టుపెట్టి కట్నంఇయ్యవ... ఎంతడబ్బైనా ఖర్చుపెట్టి గొప్పగా ...య్యవచ్చు. కాని కూతుర్ని అల్లు... పంపేటప్పుడు కంటతడిపెట్టుకో... వుండలేదు. పెళ్లాన్ని తీసుకుపో... ...ప్పుడు అల్లుడు ఎంతైనా ఉబ్బి... ...లువేయవచ్చు. కాని వెళ్ళేవేళ ...డితో పాటు కూతురుకుకూడా కంటి ...ంట ఒకకన్నీటిచుక్క రాలకమానదు. ...ంతలయొక్క ఉదాహరణం నాకు ...సందర్భంలో ఎప్పుడూ జ్ఞాపకంవస్తూ ...ంటుంది. అవతల, శకుంతలను పంపేది ...పెంపుడుతండ్రి. శకుంతల వెళ్ళేది సార్వ...మునియింటికి - అయినప్పటికీ శకుం...ల వెళ్ళడం విరాగియైన కణ్వుడికికూ...డా దుఃఖముకలిగించింది అని కాళిదాసు ...వ్రాశాడు. పైగా కణ్వుడికే ఇట్లావుం...టే సామాన్యసంసారులకు ఎట్లావుంటుం...దని వాపోయ్యాడు. ఈ ఉదాహరణం ప్రస్తుతసందర్భానికి పొందికగా పోక్త పడింది అనడానికి సందేహంలేదు'

ఆచారిగారి అనుగ్రహంవల్ల ఆంధ్ర మాత మేనకకని పారవేసిన శకుంతల అయింది. ఈ ఆంధ్రశకుంతలకి భారత కాంగ్రెస్ కార్యసంఘంవారు ఇప్పుడప్పు...డే దుష్యంతుడు దొరక్కుండా చేస్తు...న్నారు. కాబట్టి ఈఅరవకణ్వుడు అప్పటిదే ...విలాపతరంగిణి ఆలాపించకుండా ఇంకా ...ంతకాలం 'పాపనాశనం' మొదలైన ...ప్రాజెక్టులకోసం తపస్సమాధిలో వుండ...చ్చు.

గుంటూరులో

బల్బులేని దీపం

'మా అన్నాన్ని మానోటికి మాకుడి... చేయి అందిచ్చినప్పుడు ఆకుడిచేతివ్రేలిని మీరు కొరకవద్దు. మీకు వకుడనై వు...న్నాను. మీ చేతుల్లో నేనొక వాడుము...ట్టును. మీరావాడుముట్టును జాగ్రత్తగా వాడవలసివుంది. ప్రజలకు ఉపయోగ...కరంగావుండే పదవకాశాన్ని మీరు మా...కు ఇవ్వకపోతే మేము కేవలం బల్బులేని దీపాలమై ఊరుకుంటాము. దీపంలో బల్బులేకపోవడంవల్ల దీపానికిఏమీనష్టం లేదు. జరిగే అపకారంఅంతా గదికి. గది చీకటికోణం అయిపోతుంది.'

చీకటికోణం అయినగదిలో ఆంధ్రు...లది ఒకభాగమేకాని అంతాకాదని సవి...నయంగా మనవిచేయవలసి వుంటుంది.

నెల్లూరులో

గాజుబుడ్లవర్తకుడు

'కాంగ్రెస్ప్రభుత్వం గాజుచెంబువం...టిది. అందులో ఏదిన్నీ తెలియకుండా మూసిపెట్టడానికి వీలులేదు. దానిని బ్రద్దలుకొట్టడంకూడా సులభమే. ఈ గాజుచెంబుకు పగలకొట్టేరీతిని సాంఘిక వైషమ్యాలు ప్రజ్వరిల్లకూడదు. గాజు చెంబుని జాగ్రత్తచేయడం చిన్నపిల్లవా...నికి తెలియకపోవచ్చు. కాబట్టి పిల్లల చేతులోనుండి గాజుచెంబును భద్రంగా తీసుకోవాలి. అల్లాగా కాంగ్రెస్ప్రభు...త్వంవారి కార్యకలాపమంతా బహుసున్ని...తంగా ఆవలోడింపబడాలి. మీప్రధాని ఒక గ్లాసుచెంబుమాత్రమే కాడు. గాజు చెంబులవర్తకుడుకూడాను. అతనితో మోటుగాను మొరటుగాను వ్యవహరిస్తే గాజుచెంబులన్నీ పగిలిపోతాయి. ఈ గాజుచెంబులభారాన్ని అంతా సమర్థ...తతో మోసే మరోవ్యక్తి దొరికేవరకు ఇత...న్ని నాజూకుగా ఉపయోగించుకోండి.'

రాళ్ళసీమఅయిన రాయలసీమలో కు...డలబస్తాలు మోసే ఆసామీగా మన... దర్శనమిచ్చిన ఆచారిప్రధాని సెరజాణ... నెలవైన నెల్లూరుసీమలో గాజుచెంబు... వర్తకుడుగా మారినాడు. అయితే ఇర...వై మూడుజిల్లాలుగల పెద్దరాష్ట్రమైన ... మద్రాసుకోస్తాలో ఈగాజుచెంబుల భా...రాన్ని అంతా సమర్థతతో మోసే మా... వ్యక్తి లేనేలేదా?

ఏలూరులో

గుర్రము

'మా కాంగ్రెస్ మంత్రివర్గం ...వంటిది. దానిని మంచిగుర్రంలాగ చూ...డండి. నెమ్మదిగా మంచిమాటలతో ...నిని బుజ్జగించండి. అది మందంల... పడితే నెమ్మదిగా వీపుమీదతట్టండి. ... మతో దానినితోలాలికాని కొరడా ఉ...పయోగించకూడదు. కొరడా ఉపయోగి... ఈగుర్రం పెంకిగుర్రాలు చేసేమాదిరిగా మొండికేసి ...కు వెళ్ళడం మానే...తోంగుంటుంది.'

అయితే కొరడా ఉపయోగించక... డానే ఈగుర్రం చీరాల హార్స్వెల్ సి... దికలాంటి తాపుల్ని ప్రసాదిస్తే ప్రజ... చేయవలసినపని ఏమిటి?

పదేశాలా? ఉపాలంభాలా?

ఆచారి ప్రధాని ఆంధ్రదేశంలో
అక్కడక్కడ చెప్పిన అభాషణాలకి
రంధ్రాన్వేషి హత్తించిన అపార్థాలు కొన్ని—

పోలీసులు మీలో ఎవరినైన ంటితే నేనేగెంటితినని భావించం
—అనంతపురం ఉపన్యాసం.

కాబట్టే అన్నారు పెద్దలు పెద్ద లి ఎదశైనా పడవచ్చు కాని నగ వారి ఎదట పడరాదని

దురదృష్టవశాత్తు నేను తమి ళదేశస్థుడను —అనంతపురం ఉ.

మా ప్రధాని తమిళుడు కాడనీ ంధ్రుడనీ అనేవారు కొందరంటు రు. ఇదిన్నీ దురదృష్టమేనా?

తండ్రి తనకూతుర్ని భర్త ఇంటికి పంపేటప్పుడు ఏడుస్తాడు. ంధ్రరాష్ట్రవిషయంలో నేనుకూ అట్టి స్థితిలోనే వున్నాను.
—అనంతపురం ఉపన్యాసం.

ఐతే ఆచారిగారు ఆంధ్ర కన్య వాహం పీటలమీదికేనా తెచ్చేరా ంపకాలమాట ఆలోచించడానికి.

పోలీసులు కార్మికులవెంట ని చూస్తున్నారంటే వాళ్ళడ్యూటీ ళ్ళు చేస్తున్నారు దానిలో ఆ పణ ఏమీలేదు. —బందరు ఉ.

ప్రావిన్షియల్ ఆటోనమీ పోలి లు ఇట్లా వుంటాయి.

ఒక హరిజనగూడానికి బావి వ్వడానికి లాగున ఆంధ్రరాష్ట్రం వ్వడానికి నాకు అధికారంలేదు.
—ఏలూరు ఉపన్యాసం.

కనుకనే అరవదేశం [illegible]

ఆంధ్రదేశంలో హరిజనులవిషయం లో హెచ్చుమొత్తం ఖర్చుపెట్టేను.

జర్మనీఅంతా హిట్లరు వెనుక నిలిచివుంది కాబట్టే ఇంగ్లండుకు హిట్లరంటే భయం. కాంగ్రెసంటే బ్రిటీష్ ప్రభుత్వం భయపడేటట్లు చేయడానికి మీరంతా మా వెనక ఉండాలి. —ఏలూరు ఉపన్యాసం.

కాంగ్రెస్ ప్రధానుల్ని హిట్లర్లుగా చేయమని ఇది ప్రార్థన.

ఒకకన్య వివాహంచేసుకోతల స్తే దానికోసం తల్లితోను, చెల్లెళ్ళతోను కలహించవలసినపనిలేదు.
—ఏలూరు ఉపన్యాసం

ఈషేటి మొగుడుకోసం తహతహలాడుతూ పెళ్ళికావాలని కోరే దాన్ని చీమిడిముక్కు చిన్నచెల్లెలు కూడా పెళ్ళీడుకు వచ్చేదాకా ఆగమంటే పోట్లాడక ఏంచేస్తుంది?

పోకిరీ గుర్రంలాగున మీభావాలు మిమ్మల్ని ఎక్కడికో లాక్కుపోయాయి. ఆపోకిరీగుర్రంచేత లాగబడ్డానికి నేను లోబడను
—గుంటూరు ఉపన్యాసం.

కాబట్టే కాంపౌండుగోడ ఎక్కేరు.

తమిళుడుగా వుండడంమానేసి ఆంధ్రుడుగా కావాలని మీరు నన్ను కోరవచ్చు. కాని అది సాధ్యంకాదు —గుంటూరు ఉ.

అలాగే ఆంధ్రులు అరవలుగా మారడంకూడా సాధ్యం

ఇట్టి అల్లరివల్ల మీరు సరా జౌతున్నామంటే ఇచ్చే మిషతో నాకు ఊపిరి నియ్యకుండా ఉక్కిరిబిక్కిరి చంపినట్లు. —గుంటూరు

పద్దానుగు ఏళ్ల రాముడికి ధ్యం ఇచ్చిన ఆంధ్రులు ఆలా ఏలాంటివారివిషయంలోను చేస

ఇంగ్లీషుగవర్నమెంటును తెంజిచేసి ప్రజలకు (ప్రత్యే ష్ట్రంవంటి) సౌకర్యాలు కలి మనడం-వారిని ఏకకాలంతో వారం, పెళ్ళిచేయమన్నట్లుగా టుంది. —బందరు ఉపన్యాస

ఇట్లా అనుకుని ఊరుకుంటే ది వారమూ కాదు, పెళ్ళీ కాదు.

కడజాతివారు నన్ను అనుమానిస్తున్నారు. గొర్రెపిల్ల సింహాన్ని ఎట్లునమ్ముతుంది? సింహం గొర్రెపిల్లను ప్రేమించవచ్చు; గొర్రెపిల్ల సింహాన్ని ప్రేమించలేదు. సింహానికి ఎప్పుడు ఆకలి ఔతుందో, అది ఎప్పుడు విరుచుకుని గొర్రెపిల్లమీద పడుతుందో ఎవరు చెప్పగలరు?
—అనంతపురం ఉపన్యాసం.

ఈ ఉపమానం జ్ఞాపకం వున్నంతకాలం ప్రధానిని కడజాతివారు కలలోకూడా నమ్మలేరు.

జీతాలు పుచ్చుకునే ఉద్యోగులు బయటికివచ్చి బహిర[illegible] వారిని వారు సమర్థించుకోలేరు. వారి విషయంలో ఇదో పెద్ద ప్రతికూలం. —అనంతపురం ఉ.


[౪౫-వ పుట చూడుడు.

స్త్రీ లోకమంతా ఎక్కువ వాంఛించేదేమి?


ఆభరణాలంకారములు





టి.సి.ఎ.
గోల్డెన్ మెటల్
నగలే స్త్రీల కన్ని విధాలా
అలంకారానికి
తగినవి
























నెం 1
పుదుచ్చేరి నాను
కెంపులతో కట్టిన
రంగూన్ డైమండ్లు

మాత్రము రూ 8
పతకము రూ 8
" రూ 10.



పెద్ద సైజు గాజులు 2 అంగుళములకు
పైబడినది జత1-కి రూ 3 0 0
మధ్యమ సైజు $1\frac{3}{4}$ నుండి 2 అంగు
ళములకు లోగ జత1-కి రూ 2 8 0
చిన్న సైజు $1\frac{3}{4}$ అంగుళములకు
లోబడినది జత1-కి రూ 2 0 0

నెం 2
మెడ చెయినులు
పెద్ద సైజు 1 పేట రూ 7 చిన్న సైజు రూ 5
" " 2 " రూ 14. " " రూ 10
" " 3 " రూ 21 " " రూ 15

నెం 3 వడ్డాణములు
పెద్ద సైజు రూ 20 చిన్న సైజు రూ 15

మాచకటన బొమ్మల కాటలాగు ఉచితము.

టి.సి. నాగలింగప్ప అండ్ కో. 280. వాల్ టాక్సు రోడ్డు పి.టి., మద్రాసు.

సోల్ ఏజెంట్లు — పటేల్ స్టోర్సు, మునిసిపల్ హైస్కూలు రోడ్డు బెజవాడ.

ఇంజక్షన్లు వాడకుండా వాళ్ల అమ్మాయి జబ్బుకుదిర్చిన ఇంటిడాక్టరు,

వాళ్లమ్మాయి జబ్బుకి తగ్గ డాక్టరు

(చిన్న కథ)

రచయిత

శ్రీమతి బులుసు ప్రకాశమ్మ

౧

'ముత్యంలాంటి పిల్ల'

'ఆదంపతులికి రాతగ్గ కష్టం దు ఇది.'

'కాకపోయినా అన్ని మారాళ్ళతో అయిన పెళ్ళి ఇంతకం'

'ఏరికోరి చేసుకున్నందుకు, మ మొగుడూ, పెళ్లాం మొహాలేనా సుకోలేదు.'

'ఆవూదూడా వుండగా మధ్యని ంజార్చినట్లు వాళ్ళకీ వాళ్ళకీ ఏ రా లేకపోయినా మధ్యవచ్చిన ళ్ల హంగామా ఎక్కువైంది.'

కనాటి సాయంత్రం ఆరుగం లవేళ కొందరు స్త్రీలు రామా రావుగారి యింటినుంచి పైవిధం మాట్లాడుకుంటూ ఇళ్లకు జేరు న్నారు.

సంక్రాంతిపండగ సందడులు ర్తిఅయి వారంరోజులౌతోంది. లు ఎస్.ఏ లు పూర్తిచేసు ఉద్యోగప్రయత్నాల్లో వున్న అల్లుళ్లు కొందరు యింకా అత్తవారిళ్లలోనే వున్నారు పండగకు రెండురోజులు ముందే ఉట్లకెక్కిన అరిశెలబిందెలు యింకా క్రిందకు దిగలేదు వియ్యాలవారి అంపకాల సందడిలో వున్న కొందరి యిళ్లల్లో బొమ్మలకొలువులు యింకా బల్లలమీదే వున్నాయి. పండగకు అల్లుళ్ల పరిశీలన నిమిత్తం తెచ్చిన బట్టలమూటలు కొట్లకు యింకా జేరలేదు బొమ్మలనోములు రేపటితో ఆఖరు. బాలికలు కొందరు వాలాడింపు ప్రయత్నంలో బంతిపూలకోసం అదే పనిగా అందరిళ్లకూ తిరుగుతూ వున్నారు. రామారావుగారింట్లో పండగసందడు లేమీ కనిపించడంలేదు రెండురోజులై వారింట్లో పొయ్యి రాజలేదనే చెప్పవచ్చు. వారికుమార్తె లక్ష్మికి వారంరోజులై చాలా జబ్బుగావుంది. రోగిస్థితి ఒకరోజుకంటె ఒకరోజు మరీ ఆందోళనకి కారణమవుతోంది వచ్చేపోయే డాక్టర్లతోటీ, చేతి నాడెం చూడడానికి వచ్చే తెనుగు వైద్యులతోటీ, సానుభూతి చూపించడానికి వచ్చే ఇరుగుపొరుగు వారితోటీ వారిల్లు చాలా గడబిడగావుంది. అందరిముఖాలు నిరాశనే చూపిస్తున్నాయి.

౨

రామారావుగారు కాకినాడలో పేరుపొందిన వకీలు. ధనసంపాదనలో ఆయన మధ్యమశ్రేణిలో వాడైనా- మంచితనము పరోపకారము, నలుగురితో ఐకమత్యము, వీట్లలో మాత్రము ఆయనపేరు ఉత్తమశ్రేణిలోనే వుంటుంది. ఆయనవల్ల యింతో అంతో ఉపకారం పొందనివాళ్లు సామాన్యంగా వుండరు. ఆయనభార్యా సీతమ్మ భర్తకు అన్నివిధాలా అనుకూలవతిఐన భార్య. ధార్మిక విషయములపట్ల రామారావుగారు కానీ ఖర్చుచేద్దామన్నచోట ఆవిడ అర్ధణా ఖర్చుచేద్దామంటుంది.

లక్ష్మి రామారావుగారి ఏకపుత్రిక నిజానికి రామారావుగారు పూర్వాచారాల్ని అతిక్రమించలేనివాడైనప్పటికి శారదాశాసనాన్ని మాత్రం ధిక్కరించలేక పోవడంచేత, లక్ష్మి పెళ్లి పధ్నాలుగో ఏ వచ్చేదాకా ఆపడం వారికి తప్పిందికాదు భార్యాభర్త లిద్దరూ వివేకవంతులవడంచేత లక్ష్మి పెళ్లివిషయంలో వారేమీ గొంతెమ్మకోరి

లు పెట్టుకోలేను అన్నాయికి చ్చితే, మాకువచ్చినష్టే అనేది తమ్మ రామారావుగారి అల్లుడు శ్వనాథం విశ్వనాథం బి.ఏ, మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ాలుకు దరిదాపుగా పదిహేను ందలు వచ్చే భూములు అతడి కున్నాయి. విశ్వనాథం చదువు ఫారాలలో వుండగానే తండ్రి గతించడం, నాటినుంచీ మేనమామ శేషయ్యే అతడి బాధ్యత అంతా వహించడం, అనుకోకుండా జరిగిపోయాయి విశ్వనాథంతల్లి చాలా అమాయకురాలు దేనికేనా మనసులో మథనపడుతుందిగాని అన్న ఎదుట నోరుఎత్తలేదు ఏమైనా అంటే మాటిప్పలేవో మా రేపడండని వ్యవహారాలు చక్కపెట్టడం మానేస్తాడేమోనని ఆవిడభయం-

విశ్వనాథానికి తనచదువు గొడవ గో ఇతరగొడవలేమీపట్టవు. ఈ కాలపు యువకులందరిలాగే విశ్వనాథానికికూడా అన్ని నూతనాశయాలు. రామకృష్ణపరమహంస, వివేకానందుడుఅంటే అతడికిచాలా గురి 'పదిమాటలుచెప్పడంకంటె ఒకపనిచేసిచూపడంమంచి' దంటాడు విశ్వనాథం. శేషయ్య ఆరు మూడుచేసినా! మూడారుచేసినా! చూసీచూడనట్టు వూరుకోవడం, విశ్వనాథానికి తప్పనిసరిగా స్వభావమైపోయింది. ఒక్క లక్ష్మి పెళ్ళివిషయంలోమాత్రం మేనమామమాటని వ్యతిరేకించడంతప్పిందికాదు. అతడికి రెండువేలేనాకట్నంలేంది పెళ్ళేమిటంటాడు శేషయ్య.

'కట్నంపుచ్చుకోడం నాసిద్ధాంతానికి వ్యతిరేకం' అంటాడు విశ్వనాథం.

'నిన్నగాక మొన్నటి కుర్రకుంకలకి సిద్ధాంతాలుకూడాట. ఆవేళ పెళ్ళికూతురు చూపులకివెళ్ళినప్పుడు ఆపిల్లా, వీడూ ఆనవ్వులూ! ఆ గంతులూ! అప్పుడే అనుకున్నాను నేను వీడేదోమాయల్లో పడిపోతున్నాడని' అంటాడు శేషయ్య.

చివరికి రామారావుగారిమాటనేర్పు మంచితనంవల్లనైతేనేమి, విశ్వనాథం పట్టుదలచేతనైతేనేమి తథాస్తుఅనుకోడం తప్పిందికాదు శేషయ్యకి మేనల్లుడి మైనార్టీ వదిలేలోపున ఎల్లాగైనా నాలుగు వేలు వెనకవేసుకుందామనే తలంపుతోవున్న శేషయ్యకి ఈకట్నం పుచ్చుకోకపోవడమనేది గండకత్తెరైంది. తండ్రిలేని పిల్లవాడివేపున వెడుతున్నాడుగనుకానూ, పిల్లవాడి ప్రధానసంరక్షకుడు కాబట్టీని వియ్యంకుడి గౌరవాలన్నీ తానేపొందవచ్చులే అని సమాధానపడ్డాడు. కట్నాలులేకుండా పెళ్ళిళ్ళు కుదిరిన చోట లాంఛనాలు రాగాజరుపుతారని అతడు వినివున్నాడు ఆడబడుచు వేరేలేదుగనుక తనకూతుర్నే ఆడబడుచుస్థానంలో కూచోబెట్టి ఆలాంఛనాలన్నీ తానే రాబడుదామనికూడా శేషయ్యకు ఆలోచన కలిగింది.

అయిదురోజులూ పెళ్ళయితే చాలావైభవంగాజరిగిందిగాని శేషయ్యకుమాత్రం అనుకున్నముచ్చ ఒక్కటేనా తీరలేదు అప్పగింతలో రామారావుగారు శేషయ్య పెట్టిన శేలంచాపు ఆతగాణ్ణి ఏమి మెత్తబరచలేకపోయింది.

ఇది గతించినవిషయం.

3

లక్ష్మి పెండ్లిఅయి కాలం…

ఆ రెండేళ్లు జరిగాయి విశ్వనాథం తిరిగి అత్తవారింటికి ఏపండగకూ, ఆఖరికి మనుగుడుపుల కేనా రాలేదు. రామారావుగారు స్వయంగా మూడు, నాలుగుసార్లేనా వెళ్లాడు అల్లుడ్ని పిలవడానికి. శేషయ్య 'నాదేముంది మీయిష్టం మీఅల్లుడియిష్టం-' అంటాడు. వియ్యపురాలు ఏదో అనబోయి, మళ్ళీ అన్నవేపుచూసి వూరుకుంటుంది. విశ్వనాథం అసలు కనబడడు. ఏదో వూరువెళ్లేడంటారు, ఇదీతంతు. లక్ష్మి యీ ఏడు బొమ్మలనోముపట్టలేదు. ఎప్పుడు చూసినా మౌనంగా ఏదోఆలోచిస్తున్నట్టు వుంటుంది ఈమారు కూడా రామారావుగారు విశ్వనాథాన్ని పిలవడానికివెళ్లి ముఖమింత చేసుగుని వచ్చేశాడు.

పండగ మూడురోజులూ ఏదో విధంగా గడిచిపోయాయి. కనుము నాడురాత్రికే లక్ష్మికి కొద్దిగా జ్వరం అంకురించింది. మొదట పండగల్లో ఏవో అవీ యివీ తినడంచేత వచ్చిందనుకున్నారు. గాని నాలుగైదురోజుల్లోనే వ్యాధి తేలికైంది కాదని తేలింది. వచ్చేపోయే డాక్టర్లకి మితిలేదు. అసలు, జబ్బుఇది అని ఎవరూ నిర్ణయించలేకుండా వున్నారు 'ఏదోగుండెజబ్బు బాపతు' అంటాడు జిల్లాడాక్టరు 'శేషటిదాకాగడిస్తే, కొత్త ఇంజక్షనులువస్తాయి వాడిచూస్తాను. ఆపైన భగవదేచ్ఛ' అంటాడు. కొనే సీసాలు కొంటున్నారు పోసేమందులు పోస్తున్నారు. లక్ష్మిస్థితిమాత్రం కుండల్లోకివచ్చింది. నాడికూడా చాలాసీరశించిందంటాడు. తెనుగు వైద్యుడు వెంకటాచార్లు లక్ష్మి ఎంతసేపూ కళ్లుమూసుగుని తన బాధేదో తానుపడడమేగాని తల్లితోనేనా ఒక్కక్షణం పలకడంలేదు.

'ప్రాణం వున్నంతసేపూ పిలిస్తే పలక'మంటుంది సీతమ్మ. రాత్రి పన్నెండు గంటలౌతుంది. రామారావుగారింట్లో చాలానిశ్శబ్దంగా వుంది. వచ్చేపోయేవారి సందడి ఇప్పుడిప్పుడే కాస్తతగ్గింది లాంతర్లు రెండు పెద్దవిగా వెలుగుతూ వున్నాయి అసిస్టెంటు డాక్టరొకడు పడకకుర్చీమీద కాళ్లుజాపుకుని రెండు మూడు సిగరెట్ల సహాయంతో నిద్దరపోతున్నాడు. ప్రక్కనే ఇంజక్షన్ పరికరాలతోవున్న మందుల బాగీ తెరచిపెట్టివుంది. వెంకటాచార్యులు 'నాపనేమన్నావుంటే లేపండి' అని చెప్పి మందులసంచి తలక్రింద పెట్టుగుని తుంగచాప మీద కాళ్లుజాపుగు పడుకున్నాడు. మధ్య, మధ్య ఆతడి గుర్రుమాత్రం నిశ్శబ్దాన్ని భంగంచేస్తోంది. రామారావుగారు, సీతమ్మ లక్ష్మి మంచందగ్గిర ఒకగివేపు ఒకరు చూస్తూ కూచున్నారు. అప్పుడు ఆ దంపతుల కిద్దరకూ ఏమిమాటలు జరుగుతున్నాయో యివి వారికే గాని యితరులకు వినపడ్డంలేదు.

'ఎంతలో ఎంతముంచుగువచ్చిందండీ!'

'విధికృతం! అడ్డేవాడు లేదు'

'నాబిడ్డ నాకు దక్కుతుందా?'

'ఎవర్నడగం! ఆరామచంద్రమూర్తి అడ్డపడాలిగాని'

'హుం- ఎంత ముచ్చటపడింది, బిడ్డ. మళ్ళీ మొగుడు మొహం చూడనేనా లేదు.'

'ముందే నీతో చెబితే బాధపడతావని చెప్పలేదు. ప్రొద్దున్న విశ్వనాథానికి టెలిగ్రాంఇచ్చాను చూడదలచివవాళ్లు రావలసింది అని ఇచ్చాను. 'ఇంతకంటె మనం ఏంజేస్తాం? పాపం అతడిమనస్సులో ఎంతబాధపడుతున్నాడో! ఒకళ్లలాంటివాడుకాడతను. అంతా ఆ శేషయ్యగాడి కుట్ర.'

'ఒకళ్లననేదేముందీ, మనకర్మ. నాయనా వెంకటేశ్వర్లూ! తం విశ్వనాథంవచ్చి నాబిడ్డకంటబడి తెల్లారేటప్పటికి మాలక్ష్మి జబ్బు తిరుగుమొహంబడితే, నీకొండెక్కుతాం. నీకనివారాలుంటాం.

'అదుగో మళ్లీ వెర్రిలో బడుతున్నావు. ఇందుకే నీతో

ఇంతలో వీధితలుపు యెవరో కొట్టినట్టయింది. వచ్చినవారెవరో తెలియదుగాని తలుపుమాత్రం ఉండుండి మెల్లగా కొడుతున్నారు.

ఎవరో పొరుగువాళ్లు మళ్లీ వచ్చారనుకుంటూ, సీతమ్మ తలుపు తియ్యడానికి లేచింది. విశ్వనాథం వచ్చాడేమో అని ఓపక్క మనస్సు అందిగాని అల్లాఎందుకౌతుందని రెండోపక్క మనస్సు సమాధానం చెప్పింది.

సీతమ్మ తలుపు ఇంకా తీసిందో

[౪౫-వ పేజీ చూడుడు.

పచ్చి నెత్తురు త్రాగు బ్రహ్మరాక్షసుడు రష్యన్ నియంత జోసెఫ్ స్టాలిన్

రష్యన్ నియంత రాక్షసత్వం

అతడు బంగారుపళ్లెములో భోజనము చేయు భోగియా ?

పెళ్ళాన్ని ఇంట్లో పెట్టి తాళము వేయు అనుమానపురుషుడా ?

రచయిత

కొత్తపల్లి రామమూర్తి, యల్.యమ్.ఇ.

సామ్యవాద దేవతను పూజింప అనుచరులతో నెత్తురు కాలువలు పారించినాడు బహుదీక్షతో జోసెఫ్ స్టాలిన్ విధివశమున చెప్పులు కుట్టుట తప్పి ఏకఛత్రాధిపతిగా ప్రపంచములో ఆరవవంతు భూభాగమైన రష్యా ఏలుచున్నాడు ప్రథమంలో ఆతని శుద్ధ మొద్దు అవతారమునకు మురిసి రష్యా సామ్యవాద జన్మదాత అయిన లెనెన్ సెంట్రల్ కమిటీ సభ్యులకు అనగా 'ఓటింగ్ కేటిల్' అనే పసువులమందకు కార్యదర్శిగా నియమించినాడు స్టాలిన్ లెనెన్ బ్రతికియున్నంత కాలము స్వామిభక్తిపరాయణుడై కుక్కవలె విశ్వాసవంతుడై మెలగెను లెనెన్ మరణానంతరమున అధికారముపై ఆశచే తన దేశమునే పీనుగుల పెంటగా చేయుచున్నాడతడు సామ్రాజ్యము పొందుటకే తనతో కార్యభారము వహించిన సెంట్రల్ కమిటీ సభ్యులను ఒక్కొక్కరిని మృత్యుముఖమునకో పరదేశమునకో ఒప్పజెప్పుచున్నాడని ఇతర దేశీయులలో అనుమానములు కలవు అందులోని సత్యాసత్యములు చర్చింప సమర్థులు మన సామ్యవాదులే కాని ఆతడు సహనభావము లేని నియంతయని మాత్రము చెప్పకతీరదు. అట్టి స్టాలిన్ జీవితరహస్యము నొకింత ముచ్చటింతము

జోసెఫ్ స్టాలిన్ 1879 సంవత్సరమున డిసెంబరు 21 వ తేదిని జన్మించినాడు జననము జార్జియాలోని గోరి అనే అతిమనోహరమైన నగరమున ఆనగరము పరిసర ప్రాంతములన్నియు ప్రశాంతమగు ద్రాక్షవనములతో కూడుకొన్నవి మధురమైన ద్రాక్షరసమునకు ఆప్రాంతము ప్రసిద్ధి చెందినది అది రాజనగరము కూడను

తల్లిదండ్రులు బీదవారు దైవభక్తిపరులు తండ్రి మాకలక్స జాతీయుడు పూర్వులు అనుసరించిన వ్యవసాయములో భుక్తి గడవక ఆతడు భుక్తికై చెప్పులు కుట్టుకునేవాడు గోరీలో. గోరీకి సమీపమున టిఫ్లిస్‌లో బయలుదేరిన జోళ్ళ యంత్రాలయంవల్ల ఆతనికూటికి మన్నుపడినది కాగా వేరేగతిలేక అతడు గోరీనివిడచి టిఫ్లిస్ చేరినాడు. అక్కడ పడరానిపాట్లుపడి ఎట్లో మిల్లులో ఉద్యోగము సంపాదించినాడు. ఆతనికి తనపుత్రుడు చెప్పులు కుట్టువాడుగా తయారుకావలెనని యుండేది. కాని విధి వేరుగా ఏర్పాటు చేసినది. జోసెఫ్‌కు పదునొకండవఏట తండ్రి స్వర్గస్థుడైనాడు.

అప్పుడు స్టాలిన్ యొక్క బాధ్యత అంతయు తల్లిపై బడినది

తల్లియే నేటి స్టాలిన్ ఉన్నతదశకు కారణమని ఘంటాపథంగా చెప్పగలము. తల్లి జార్జియన్ జాతీయురాలు. ఆమెకు మన దేశబాలికలకువలెనే బాల్యమందే వివాహమైనది మన దేశమునందువలెనే రష్యాలో కూడ బాలికలు పదమూడు పదనాలుగు వత్సరములకే పుష్పవతులగుదురు. అక్కడివారు ముప్పదియైదేండ్లకే ముసలివారుగా పరిగణింపబడుదురు. తల్లి పేరు ఏకెటెరినా. ఆమెకు బాల్యముననే సంతానము కలిగినది. కాని అక్కరకురాలేదు. ప్రథమంలో జన్మించిన ముగ్గురు బిడ్డలు కన్నతెరవకుండనే కడతేరిపోయినారు ఆమాతృమూర్తి వ్యథ వర్ణనాతీతము. తగిన సంతానమే స్త్రీ

న్మకు గొప్పదనే భావంగలది నుక పుట్టబోయే పుత్రుడు చిరం వి వైయుంటే భగవత్సేవకై డిచెదనని దేవునికి మ్రొక్కుకొ న్నది దయామయుడైన దేవుడు రచిత్తుల సంకల్పములు నిర్విఘ్నముగా సాగించును ఆమె భక్తికి మెచ్చుకొని భగవంతు డీసారి ఆమెకు దీర్ఘాయుష్మంతుడగు పుత్రుని ప్రసాదించెను ఆతడే మనజోసెఫ్ స్టాలిన్.

స్టాలిన్‌కు బాల్యము తేజోవంతముగా లేదు. పాఠశాలకు పొమ్మని -సిన వీధులవెంట ముష్టిఎత్తుకునే ాడు. దారెపోయేవాళ్ళను దమ్మిలు యిచ్చేవరకు తంటాలుపెట్టే వాడు. ఇట్లా ఆడుకుంటూ గోరీనగరములోని రాజభవనమునకు సమీపమందున్న సిల్వర్ క్రాసువద్ద కూ మని రాజభవనముపై దృష్టి లగ్నముచేసేవాడు. ఏమి యోచించు ాడో పాఠకులే గ్రహించగలరు

సంప్రదాయప్రకారము విద్యాంతులైన జార్జియన్‌లు బీదలకు ద్యయే అధికారము పొందుటకు, జలచే పూజలొందుటకు సాధన సు నమ్మికకలవారు. అందుచే ాలిన్ తల్లి తనకుమారుడు విద్యాంతుడై గొప్పవాడు కావలెనని ోరుకొనునది. స్టాలిన్‌కు ఏడవ ట అమ్మవారువచ్చినది. అది మ్మదియైన తరువాత శ్రద్ధగా మవుకుని బహుమానమునుకూ పొందినాడట కాని అతడు టి లిస్‌లో దుండగీండ్రతో తిరుగువా డనియు. చదువన్నది అంటలేదనియు చాలమంది భావము

తండ్రి స్టాలిన్‌ను చెప్పులుకుట్టువానిగా తయారుచేయ నెంచినాడు కాని, విద్యావతియగు తల్లి, పుత్రుడు చదువుకొని గొప్పవాడు కావలెనని వాంఛించినది ఆమెధైర్యము, పట్టుదల, వివేకము స్టాలిన్‌కు శాగా పట్టుబడినవి. పదకొండవఏట ఆతనితండ్రి చనిపోగా భారముతల్లిమీద పడినది. ధీశాలియగు ఆతల్లి పుత్రుని కూలిపనిచేయుమని బాధించక తాను అర్ధరాత్రివరకు బట్టలు కుట్టి ధనము సంపాదించి తినగా కొంచెము మిగిల్చి పుత్రునికి చదువుచెప్పించేది. ఆమాతృదేవి పట్టుదల నిరుపమానము కదా!

స్టాలిన్ మతగురువు కావలయునని ఆమాతృమూర్తిమనోరథము అట్లనే సామ్యవాదమతప్రచారకుడైనాడు. లెనెన్ కట్టిన దేవళమునకు నేడు నిరంకుశుడైన పూజారి అయినాడు తల్లి ప్రోత్సాహమున టిఫిలిస్‌లోని మత విద్యాలయములో జేర్చినాడు.

మతాధికారులు అచ్చట నిరంకుశులు. సామ్యవాదపు వెల్లువ బయలువెడలిన రోజులవి. గురువులు విద్యార్థులు లేని సమయముచూచి వారిగదులు శోధించువారు. అదియే మనకథానాయకుని రేకెత్తించినది. కాగా దొంగతనముగా సామ్యవాదపు గ్రంథములను తెప్పించుకొనిచదువువాడు. అతని ప్రవర్తన కనిపెట్టి విద్యాలయమునుండి తరిమినారు. 1896 లో జార్జియాలో ఒక రహస్యసంఘ మేర్పరచినాడు. దానికి ట్రిడాయొసిస్టు అనిపేరు.

తదనంతరము బాకునగరములోని కార్మికులతో కలసి ఒకరహస్యసంఘ మేర్పరచినాడు అచట భూగృహములో ఒక యింజనీరు సహాయమున ముద్రణాలయమును నిర్మించినాడు. లెనిన్‌యొక్క గ్రంథములను ముద్రించి విపరీతముగా ప్రచారముచేసినాడు ఆ గృహములోని పనివాండ్రు వెలుతురు— సూర్యరస్మి—చూడకుండ మూడు సంవత్సరములు పనిచేసి విప్లవ గ్రంథములను ముద్రించినారు. వ్యాసములకు ఫొటోలు ఎత్తి చిన్న బ్లాకులుచేసి ముద్రించువారు. ప్రజలు వాటిని భూతఅద్దములతో చదువుకునేవారు కనపడని సిరాతో వ్రాసిన విదేశపత్రికలను తెప్పించుకొని చదివేవాడు కాని ప్రభుత్వపు అనుమానదృష్టిని అరికట్టుటకుగాను భుక్తికై బుక్కుబైండింగుపని చేయువాడు

ఆతడు విప్లవకారుడుగా నుండియే ఉన్నతవిద్య సంపాదించినాడు. బాకునగరమందలి జైలులో విప్లవకారుల ననేకులను మడత్రొక్కినట్లు పెట్టిరి ఉద్రేకముతో వారిలో వారినే ఉడికించుకొని పొడుచుకొని నానాబీభత్సము చేయుచుండిరి ఖైదీలు.

స్టాలిన్ ఆత్మవిశ్వాసము వర్ణనాతీతము. జైలు పురోభాగమున ఉరికంబము నిర్మించి విద్రోహు

లను లెక్కలేకుండ ఉరితీస్తూవున్నా స్టాలిన్ కొంచమైనా కలతబారక మార్క్సు, లెనిన్‌ల గ్రంథరాజములను తలక్రింద పెట్టుకొని గుండెపై చేయి వైచుకొని గాఢముగా నిద్రపోవువాడు జారుప్రభుత్వముచేయు ఆ యమానుషకృత్యములు ఆతనిని దృఢచిత్తుని చేసినవి

అతడు పలుమారు ప్రవాసశిక్షలనుండి, జైళ్ళనుండి తప్పించుకుని పారిపోయేవాడు. మరల పట్టుపడకూడదని పెద్ద పెద్ద గెడ్డములు మీసములు పెంచుకునేవాడు మారుపేర్లు పెట్టుకునేవాడు అందుకే అతనికి డేవిడ్, కోల్బా, జోజో, సోసా, స్టాలిన్ ఇట్లు పెక్కు పేర్లున్నవి

ఆతడు 1903 లో సైబీరియాకు ప్రవాసశిక్ష ననుభవింప పంపబడెను కాని తప్పించుకొనిపారిపోయెను. 1908 లో తిరిగి పట్టుబడి మరల ప్రవాసశిక్షకు సైబీరియాకు పంపబడెను అక్కడ లెనిన్‌తో పరిచయము చేసుకొని ఆతని సందేశములను స్వయముగా దేశీయుల కందచేయువాడు 24-34 సంవత్సరముల వయస్సులో ఆతనిని ఆరుసార్లు జైల్లో పెట్టిరి.

1913 లో పదునారవవారి ప్రవాసశిక్షనుండి తప్పించుకొన్నాడు. సెంట్‌పీటర్సుబర్గులో సామ్యవాద సభలో నుండగా పోలీసులు ఆతనిని కనిపెట్టినారు. వెంటనే ఆతనిమిత్రులు ప్రక్కనున్న గదిలోనికి తీసుకుపోయి ఆడవేషం వేసినారు. కాని పోలీసులు ఆ ఆడదాన్నే పట్టుకున్నారు ఈసారి కిరికా అనే గ్రామమునకు పంపిరి. అది ఆర్కిటిక్ సర్కిల్ వద్ద నున్నది ఆప్రవాసశిక్షలో ఆతనికి ఆరోగ్యంచెడినది. చావుబ్రతుకుల మధ్య అల్లాడినాడు. చలికాలంలో అడవిజాతులను వేటాడియు, వేసవిలో చేపలను పట్టుకొనియు కమ్మగా వండుకుని తినేవాడుట. ఆ కష్ట జీవనంలోకూడ విద్యపై నున్న మమకారమువల్ల, భావి అధికారవాంఛవల్ల మార్క్సు, డార్విన్ మహాశయుల గ్రంథములను చదివేవాడు

1917 లో విప్లవంవచ్చింది. ఆతనిని విడిచినారు వెంటనే పెట్రోగ్రాడ్ చేరుకున్నాడు 'ప్రవ్డా' పత్రికకు సంపాదకుడైనాడు. విప్లవం తీవ్రరూపందాల్చినప్పుడు సైన్యాధికారియై విజయంగాంచినాడు

1919-20 లో కార్మికకర్షక సంఘమునకు కమిస్సర్ (సేనకు భోజనసామగ్రి జాగ్రత్తపెట్టెడు ఉద్యోగి) గానుండెను. 1920-23 వరకు విప్లవదళాధికారము వహించిన సభలో సభ్యుడుగా నుండెను

విప్లవం విజయవంతంకాగానే సెంట్రల్ కమిటీ సభ్యుడైనాడు లెనిన్ మరణానంతరమున 1924 లో ట్రాట్‌స్కీని పాతాళమునకు దిగద్రొక్కి సర్వాధికారి యైనాడు ఆతని నిరంకుశతకు ఎదురు నిలచువారి నందరిని మరణమందిరమునకు నిర్భీతిగా పంపుచున్నాడు

ఈ ప్రళయకాలరుద్రుని కథకులనేకవిధముల చిత్రించుచున్నారు ఏదినిజమో చెప్పుట చాలాకష్టము.
వీరపూజ ప్రబలిన రష్యాలో
నిని ఒక దేవతాపురుషునిగా చి
చినారు. ఆత డొక మహారా
ప్రజలముఖము చూడడని వద
ఆతని ముఖము స్ఫోటకముచే
దవికారముగా నుండుటచే
లలో కలియడని కొందరు.
టివి ఏమియు లేవని ప్రత్యక్ష
చూచిన లూడ్విగ్ అనే జర్
గ్రంథకర్త వ్రాసినాడు.

ఇంకొకచిత్రం ఏమంటే ఒ
సారిగా ఐదుకారులు బయలుదే
ననియు, ఆకారులో ఎందులో
లిన్ కూర్చుని కార్యాలయము
పోవునో తెలియదనియు, భో
జారుప్రభువులు తినే బంగారు
ములో భుజిస్తాడనియు, పెళ్ల
—రెండోపెళ్ళిది లెండి—
ట్లో పెట్టి తాళంవేస్తాడని, ఆత
పంట్లాంజేబులో పెట్టుకుంటా
యు, లెనిన్ నివసించిన గోర్కి
నంలో నివసించుచున్నాడని
సర్వకాలసర్వావస్థలయందు
కాలుస్తాడనియు ఆతనిని గూర్చి
క్క పురాణగాథలు వున్నవి.
అన్నీ వట్టి పుకారులని వ్రాస
లూడ్విగ్ మహాశయుడు ఆతని
గరక్షకులు రష్యాభాష తెలి
జర్మన్‌వారని కూడా వుంది.
ఇవన్నీ సత్యదూరములట. సత్య
వేరుగానున్నది.

ప్రతిదినము స్టాలిన్ తన స
కారులోనే ఒకేద్వారమున ద
పాలకుల ప్రత్యేక సలాములేక
గనే ప్రతిదినము తొమ్మిదిగంట
కార్యాలయము చేరుకొనును.

నహానాదులలో సామాన్యవర్తకుని వలెనే యుండును ఆతడు 50-వ ఏట ప్రథమభార్యను విడిచి తిరిగి 16 ఏండ్ల బాలికను పెళ్ళిచేసు కొన్నాడు ఈబాల ప్రపంచవ్యవహారములు తెలియని ముగ్ధగనుక సమాజములలో చేరి వర్తించుట తెలియక గృహకృత్యములందే మగ్నమైయుండును, కాగా స్టాలిన్ ఆమెను గాలిమువేయునని ప్రజలు చెప్పుదురు

ఆతడు స్నేహితులతో తరచు మాట్లాడడు చమత్కారముగా భాషించుట ఆతనికి తెలియదు నవ్వితే కుండలో గులకరాళ్లు చప్పుడైనట్టు వుండునట. అయినను గ్రంథపఠనమున ఆశక్తి మెండు ధనమునకు, సుఖమునకు ఆతడు అతీతుడు. అధికారమునందాశక్తికలదు గానిగర్వికాడు ఏపనినైనను బహు జాగరూకతతో పరిశీలించి నెమ్మదిగా చేయును ఇతరులపై ఆధారపడడు

ఆతడు స్ఫురద్రూపి. చండశాసనుడు. అతనిదిసుగ్రీవాజ్ఞ. కుమారుండు మాస్కో టెక్నికల్ స్కూలులో చదువుచు పరీక్షతప్పినాడు ఆచదువు తనకిష్టములేదని కుమారుడు సూచించినాడు దానికి కోపించి స్టాలిన్ యింజనీరగుటకు హితవులేనిచో ఆతనిని చెప్పులుకుట్టుకొనుచుని తన గృహపథమునుండి తరిమెను

స్టాలిన్ యింటివద్ద నున్నచో నిరుగుల చొక్కాలనే ధరించును. నిరుగులకు అతుకులువేసికొని తొడుగుకొనును నలుగురిలోను కలయునప్పుడు మాత్రము సూటువేయును విందు లారగించుట ఆతనికి ఇష్టముండదు. త్రాగుడుయన్న అసహ్యము, కాని తనతో కలసి విందు ఆరగించువారికొరకుగాను కొంచెముగా ద్రాక్షరసము త్రాగును

చదరంగమున్న విశేషప్రీతి ప్రజాప్రబోధముచేయు పాటలన్న పరమ సంతోషము. రష్యాభాషతప్ప యితర భాష లంతగాఆతనికిరావు

ఈ నియంత ప్రపంచమునంతను సామ్యవాదపు వెల్లువతో ముంచవలెనని వేచియున్నాడు — సాధ్యమగునా?

అంకుశుగాను నిరంకుశుడై తనతో కష్టించి సామ్యవాదము నెలకొల్పిన వారిని పలువురను బంధించి, పలువురను కూనీలు చేయించి, పలువురిను ఉరులుతీసి, కొందరిని దేశాంతరమునకు తరిమినాడు ఆతని జోడైన ట్రాట్స్కీ జీవముతో దేశాంతరమున వున్నందుకే ఆతడు వగచుచున్నాడు ఈప్రళయతాండవమంతా తనస్వదేశములోనే.

ఇతర నియంతలగు హిట్లర్ ముసోలినిలకును ఆతనికి యెక్కడేతేడా. హిట్లర్, ముసోలినీలు ఇతరదేశములపైబడి కబళించుచుండ స్టాలిన్ తన స్వదేశీయులనే మ్రింగుచున్నాడు ఇట్లు పచ్చినెత్తురు త్రాగుచున్న ఈ నియంత సంకల్పము ఎంతవరకు సిద్ధించునో కాలమే నిర్ణయించవలెను

ఆయుర్వేదము - ఇంజక్షనులు

ఆయుర్వేదభూషణ వేటూరి శంకరశాస్త్రి, ఎ. ఎం. ఎ. సి.

ఉపోద్ఘాతము

'ఇంజక్షను'లనబడు సూదిమందులు దేశమున నేడు బహు ప్రచారములో నున్నవి పాశ్చాత్యవైద్యులందరును విరివిగా వీనిని కొలదికాలమునుండియు వాడుచున్నారు. నవీనకాలపు రోగులును మాకు సూదిమందులు కావలెనని కోరి సేవించుచున్నారు. ఇటీవల కొందరు దేశీయవైద్యులును 'ఇంజక్షను'లను వాడుట సంభవించుచున్నది వివిధవైద్యపద్ధతులు వెలసిన యీ దినములలో, ఈ ఇంజక్షనులనుగూర్చి పలువురు పలువిధములగు నభిప్రాయములను వెలిబుచ్చుచు, అందును దేశీయవైద్యశాస్త్రమగు నాయుర్వేదమున యీపద్ధతి లేదనియు, దేశీయవైద్యులు వీనిని వాడరాదనియు, వాదించుచుండుటచేత, శాస్త్రరీత్యా వీనిపుట్టుపూర్వోత్తరములు విచారించి, ఆయుర్వేదవైద్యశాస్త్రమున, ఈపద్ధతి నిరూపింపబడియున్నదో లేదో లోకమునకు తెలుపవలసిన బాధ్యత, ఆయుర్వేద విద్యావైద్యులమీద నున్నది శాస్త్రదృష్టితో ఈవిషయమును విమర్శించి తెలుసుకొన్నయెడల, వీని పుట్టు పూర్వోత్తరములు తెలియుటయే గాక, దేశీయవైద్యులు వీనిని వాడరాదనువాదము గూడ నిరాధారముకాగలదు. ఇట్టి విమర్శనకు గడంగుటకు ముందు పాశ్చాత్యవైద్యపద్ధతిని 'ఇంజక్షను'లనగా నేమో విచారించి తెలుసుకొనుట మంచిది

"An injection in general term means the introduction of a fluid into the body by means of a suitable instrument The injection may be given into —

1 The Subcutaneous tissue (Hypodermic)
2 The Muscles (Intra muscular)
3 The Veins (Intra Venous)
4 The Closed sacs (Serons Cavities, like Joints, plural cavity, Cysts and Chronic abcesses)
5 The Natural Cavity or Canal (Intra spinal)
6 The Open Cavities (External ear, Eanus, Nose, Urethra, Rectum, Vegina, Uterus etc)

(Injection Therapy by P K Kurup)

'ఇంజక్షను' అనగా సామాన్యార్థము తగిన పనిముట్టుతో శరీరములోనికి ద్రవమును ప్రవేశపెట్టుట. ఈక్రింది శరీరభాగములలోనికి ద్రవమును ప్రవేశపెట్టవచ్చును —

1. చర్మముక్రిందికి (హైపోడర్మిక్)
2 కండరములలోనికి (ఇంట్రామస్క్యులర్)
3. సిరలలోనికి (ఇంట్రావీనస్)
4. ఆవృతమైన స్థలములలోనికి (గంభీరవ్రణము, విద్రధి, సంధులు, తిత్తులు, కంతులు మొదలగునవి)
5. సహజమై, కాల్వవలెనుండు సుషుమ్నాకాండములోనికి (ఇంట్రాస్పైనల్)
6. వివృతమై, గుహలవలెనుండు రంధ్రములలోనికి (చెవులు, ముక్కు, నోరు, గుదము, మూత్రద్వారము, యోని, గర్భాశయము, ఇత్యాదులు)

" Injection = Term used in medicine for the method by which a drug or food is introduced into the body by means of a Syringe or similar apparatus "

(The New Standard Encyclopedia)

పిచికారుతోగాని అటువంటి పనిముట్టుతో గాని ఔషధమునుగాని, ఆహారమునుగాని శరీరము లోనికి ప్రవేశ పెట్టబడు పద్ధతికి వైద్యశాస్త్రమున ఉపయోగింపబడు పదముగా 'ఇఞ్జక్షను' అను మాట వాడుకలోనున్నది.

ప్రయోజనము

నోటిద్వారా ఉపయోగింపబడి, ఆమాశయమునుపొంది, జీర్ణమైనపిదపగాని పనిజేయు ఔషదములకంటె, ఈవిధముగా నుపయోగింపబడిన మందులు శీఘ్రకాలములో పనిచేయ గలవు. ఔషధమునుగూడ తక్కువమోతాదుతో వాడవచ్చును. ఉపయోగింపబడినవెంటనే రక్తముతోకలిసి, శరీరమంతయు వ్యాపించి పనిచేయును. రోగికి స్మృతిలేనప్పుడు, మింగుడు పడనప్పుడు, ఔషధమును నిరాకరించినప్పుడు, మతసంబంధములగు అభ్యంతరములున్నప్పుడు, రుచివిషయముననుం ఈపద్ధతిప్రకారము ఔషధమునిచ్చుట సుకరము.

ఆహారమును మింగలేనప్పుడును, నిరాహారదీక్షబూని (ఆహారమును బుద్ధిపూర్వకముగా నిరాకరించుట) నప్పుడును, ద్రవరూపములగు నాహారరసమునుగూడ ముఖమార్గమున ఆమాశయములోనికి, గుదమార్గమున పక్వాశయములోనికి ఎక్కింపవచ్చును. అందువల్ల రోగికి బలము చెకూరుచుండును

వేదకాలము మొదలు, వాగ్భటునికాలము వరకు మనదేశమున ఆయుర్వేదవైద్యాంగమగు శల్యతంత్రము మిక్కిలి ఉచ్చదశలో నున్నట్లును,సుశ్రుతాది శస్త్రచికిత్సానిపుణులు మూఢగర్భము, బద్ధగుదోదరము, అశ్మరి, అంతర్విద్రధి, లింగనాశము, అర్శోరోగము, గళరోగములు మొదలగు గొప్పరోగములకు శస్త్రచికిత్సలను జయప్రదముగా జరిపినట్లును, ఆయుర్వేదవైద్యశాస్త్రమును కూలంకషముగా చదివినవారికి బోధపడగలదు రెండువేల సంవత్సరములకు పూర్వమే శస్త్రచికిత్సయందు పూర్వాచార్యులకుగల నైపుణ్యమునుజూచి, ఇక్కాలపువారు ఆశ్చర్యమును పొందుచుండ, అత్యంతము స్వల్పవిషయమగు 'ఇఞ్జక్షను'ల పద్ధతి ఆయుర్వేదమున లేదనుటగాని, దేశీయవైద్యులు వీనిని ఆచరింపరాదనుటగాని అంగీకరింపతగ్గవిషయము గాదు. ఈక్రింద జూపబడిన విషయముల నెరింగినపిదప ఇట్టిసందేహముల కెడముండ నేరదు.

పచ్చపొడుచుట

అతిప్రాచీనకాలమునుండియు పచ్చపొడుచు ఆచారము మనదేశమునందేగాక, విదేశములందుగూడ ఆచరణలోనున్నట్లు తెలియుచున్నది. మందులనమ్ము దేశద్రిమ్మరులు కొందరు పచ్చపొడుచుట వృత్తిగాపెట్టుకొని వీధులవెంట యిందునిమిత్తమై తిరుగుచు మందులనమ్ముచుందురు. అనేకులు వీరినిపిలిచి సొమ్మిచ్చి పచ్చపొడిపించుకొందురు పటాలములందలి 'సోల్జరులు'ను శరీరమంతటను పచ్చపొడిపించుకొనుట ఆచారముగా నున్నది. అట్టివారిని తరుచు మనము మదరాసు మొదలగు సైన్యములుండు పట్టణములలో చూచుచునేయుందుము. దేహమంతయు పచ్చపొడిపించుకొనుటవల్ల శీతోష్ణములనుండియు, విషకీటకముల బాధలనుండియు, శరీరము రక్షింపబడుననియు, మరియు శరీరమునకు అలంకారమును, యుద్ధమున భీకరస్వరూపము కలుగునని కొందరినమ్మకము.

"High-born natives were often tattooed all over, while the result was esteemed as protection against cold, heat, or insect-bites, as an ornament, or as lending an expression of ferocity in battle"

(The New Standard Encyclopedia)

రెండుమూడుసూదులు కట్టగాకట్టి, కాకరాకుపసరునగాని, సొరాకుపసరునగాని సూదులుముంచి, ఆసూదులచే శరీరభాగమునందు పొడుచుటకే, పచ్చపొడుచుటయందురు. (కొందరు ప్రత్యేకమైన ఇతరపసర్లు రంగులోకలిపి వాడెదరు). చిత్రింపదలచిన బొమ్మనుగాని, అక్షరములనుగాని ముందుగా ఆపసరుచే, శరీరభాగమున చిత్రించి, తదుపరి సూదులచె పొడిచినను పొడిచెదరు. అంతట ఆపొడుపులకు నెత్తురుచెమర్చి క్రమముగా ఆరిపోవును కొందరికి ఆనాడు మరునాడు జ్వరము కూడవచ్చును. మరికొందరికి తేలికగానే మానిపోవును. పొడిచినమచ్చలు మరణముతో మాయవలసినవే గాని, ఇంకొకవిధమున మాయవు. ఈపచ్చపొడుచు ఆచారము కేవలము అనాగరకపద్ధతియనియు, మూఢాచారమనియు కొందరు నిరసించుచున్నను, ఇందేదోకొంత అర్థముండుటచేతనే, నేటివరకు యీ ఆచారము రూపుమాయకున్నది. చిరకాలగతమైన చలిజ్వరముచే, ప్లీహాభివృద్ధినొంది బాధపడుచుండు ఒకానొక

స్త్రీ, చేతిదండమీద తనపేరు పొడిపించుకొన్నంత మాత్రమున ఆరోగ్యవతియైన సంగతి నేను స్వయముగా నెరుగుదును ఈ పద్ధతి ఆరోగ్యరక్షకమును నమ్మకముతోబాటు, వ్యాధినివారకముగాగూడ నుండుటజూడ, ముసలమ్మలచే నాచరింపబడు ఈ మోటువ్యాపారముగూడ 'ఇంజక్షను' పద్ధతికి ప్రాతిపదికగా నున్నదని మనము అంగీకరింపవలసి వచ్చుచున్నది నేడు హెచ్చుగా జెప్పబడుచున్న 'ఫారన్ ప్రొటీన్ థిరపీ' రహస్యమింతకంటె వేరైనది కానేరదు

గ్రంథములందుగల ఆధారములు

1. సన్నిపాతే సూచీముఖోరసః —

" క్షిప్త్వాసీసకకూపకే రసవరం సూచీముఖం నామతః। బ్రహ్మద్వారవికీర్ణలోహిత లవంగుంజైక మాత్రం దదేత్ ॥" (రస.ర.స)

2. సూచికాభరణోరసః —

"మృతసంజీవనాఖ్యోయం సూచికాభరణోరసః।
సన్నిపాతేన తీవ్రేణ ముమూర్షోర్వ్యాగతస్యచ।
తాలూని ప్రచ్ఛయిత్వాథరసమేనం వినిక్షిపేత్। సూచ్యాతి సూక్ష్మయాతోయా భిన్నయాతి ప్రయత్నతః।
తతః త్రైలేనతం లిప్త్వావివాతే సన్నివేశయేత్ ॥" (రస ర స)

3. "యావత్సూచ్యాముఖేలగ్నం కూప్యానిర్యాతి భేషజం। తావన్మాత్రో రసోదేయో మూర్ఛితే సన్నిపాతిని। క్షురేణ ప్రచ్ఛితేమూర్ధ్ని తత్రతాం గుల్యాచఘర్షయేత్। రక్తభేషజ సంపర్కాన్మూర్ఛితోపిహాజీవతి। తద్వైవ సర్పదష్టోపి మృతావస్థోపిజీవతి॥" (రస కా)

4. "బ్రహ్మద్వారే క్షురేణైవ క్షతం గుంజావిమర్దితం। జంబరనీరేయుంజీత సన్నిపాతాన్నిహంతిచ। హిక్కాంమూర్ఛాంచకాసంచ మూకత్వం బధిరస్యచ। కాసార్తస్థోర్ధ్వశ్వాసంచమధువాతం నికృంతనం। సూచికాముఖనామాయం రసః ప్రాణప్రదాయకః ॥" (బ.రా)

5. విషమసూచికారసం —

"సూతం సర్పవిషం నాభం దుత్తూర రసమర్దితం।
సూచికాగ్రేణదాతవ్యం సన్నిపాతకులాంతకం॥" (వై.చిం)

సూచికాభరణరసము, సూచీముఖరసము, పాశుపతాస్త్ర రసము, బ్రహ్మాస్త్రరసము, అఘోరాస్త్రరసము ఇవి సూచీవ్యధనముచే వాడతగిన యౌషధములు. వీనిని బ్రహ్మద్వారమునగాని, తాలుప్రదేశమునగాని, శిరస్సునగాని చీవి సూదితో ఆ యౌషధముల నందు ప్రవేశపెట్టవలెననియు, రక్తముతో ఔషధము కలియుటతోడనే, అవసానస్థితియందున్నవాడుగూడ జీవించుననియు జెప్పబడియున్నది. వీనివాడుక నేటికిని ఆయుర్వేదవైద్యూనగలదు. వానిఫలితములను మనము చికిత్సాచరణమున కనుగొనుచునే యున్నాము. రక్తములోనికి ఔషధము నెక్కించుటయే యిందు ప్రధానకర్మ.

పెద్దల అభిప్రాయము

"Even administration of medicaments by injections for various diseased conditions has not failed to attract notice and attention From Susruta and Charaka various systems dealing with different branches of medicine sprang up "
(Indigenous Drugs of India by R N Chopra

వివిధవ్యాధులకు ఇంజక్షనుల రూపమున మందులను వాడు పద్ధతి పూర్వీకులకు తెలియకపోలేదు. చరక, సుశ్రుతాదులనుండియే భిన్నభిన్న శాఖలుగల వివిధవైద్యపద్ధతులు బయల్వెడలినవి.

'In Suchikabharanam there is mentioned a method by which medicine can be introduced into the circulation "
(Usman Report Page 445,

మూతికాభరణమను ఔషధమును రక్తములోనికి ఎక్కించుబడు పద్ధతి చెప్పబడియున్నది.

"సన్నిపాతాద్యవస్థాభేదముల నుపయోగించు చికిత్సలలో, సూచీవ్యధన చికిత్సా విధానము ఉత్తమ మని యిక్కాలపు చికిత్సకులు ఒప్పుకొనగలరు. ఆ మహర్షులు యిట్టి చికిత్సావిధానమును సన్నిపాతాదుల ననేకవిధములుగ దెలిపియున్నారు."

(గోపాలాచార్యులుగారు. ద్వితీయద్రవిడవైద్య మహాసభ. తిరువనంతపురం 23-8-19)

"పిచికారీద్వారా ఔషధమును రక్తములోనికి ఎక్కించుబడు పద్ధతిని డాక్టరులు క్రొత్తగా కని పెట్టియున్నారనియు, దాని ప్రచారమును ఆరోజు రోజు వృద్ధిచేయుచున్నారనియు, ఇందును గురించిన వర్ణన ఆయుర్వేదములో లేదనియు యెక్కువ జనులు సందేహించుచున్నారు. కాని యిది నిజముకాదు. మనశాస్త్రములోనూ, ఈ పద్ధతి స్పష్టముగా నిరూపింపబడియున్నది. రసశాస్త్రములో ఇట్లు జెప్పబడియున్నది —

"రక్తభేషజ సంపర్కాత్ మృతావస్థోపిజీవతి."

ఈ మన సూతికాభరణరసముతో, వైజ్ఞానికుల యెడ శ్రీ జగదీశచంద్రబోసు ఒక కప్పకు, ఈఔషధము ప్రయోగించి దానిజీవముపైనను, హృదయముపైనను ఆశ్చర్యకరమైన బలమును కలుగజేసిన విధము మనకు విదితమైయున్నది."

(త్ర్యంబకలాల్ త్రిభువనముని. గుజరాత్ వైద్య సమ్మేళన అధ్యక్షోపన్యాసము)

"సూదులచే నౌషధముల యుపయోగము. ప్రస్తుతకాలమున పాశ్చాత్యవైద్యులు సూదులనుండి ఔషధముల నుపయోగించుట విదితము. ఇట్టి ప్రయోగములయందును ప్రాచీనకాలముననే ఆర్యులు నేర్పరులనుటకనేకప్రమాణములు కనుపడుచున్నవి. అందు రసరత్నసముచ్చయమందల్లి సన్నిపాతప్రకరణమం దిట్లు నిరూపిలిము. తీవ్రసన్నిపాతవ్యాధి యందు తాలు (చెలివెలు) ప్రదేశమున చిన్ని మిక్కిలి వాడియైన మొనగల సూదిచే ప్రయత్న పూర్వకముగ సూచికాభరణము నుపయోగించునది. బ్రహ్మద్వారమున చీవి నెత్తురువచ్చినమీాద సూచీముఖరసమును ఉపయోగించునది.

(ఉపోద్ఘాతము. రసప్రదీపిక. పుట XVI)

యంత్రములు, శస్త్రములు

ఆయుర్వేదవైద్యశాస్త్రమున శస్త్రచికిత్సాసాధకము అగు యంత్రములు (Non Cutting instruments) శస్త్రములు (Cutting instruments) వాటి స్వరూపము, కృత్యములు, ప్రయోగవిధానము మొదలగు విషయములు బహువిపులముగా వివరింపబడియున్నవి. నవీనయంత్రశస్త్రముల స్వరూపము, ప్రయోజనము పరిశీలించిచూచినచో, నేటివన్ని యూ చాలవరకు పూర్వపువాటి ననుసరించి యేర్పడినవేనని కూడ తెలియగలదు. ఈ విషయమును సవిస్తరముగా తెలియగోరు వారు శ్రీగిరీంద్రనాధముఖర్జీ గారి 'సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆఫ్ హిందూస్' అను గ్రంథమును చూడవచ్చును. నేడు వాడుకలోనున్న పిచికారులనుగూర్చిన పరామర్శయే మన కిచ్చట ప్రస్తుతమగుటచే అందు పిచికారిసాదృశ్యముమ దెలుపు- నాడీయంత్రములనుగూర్చియే ఇక్కడ వ్రాయుచున్నాము.

నాడీయంత్రములు

(Tubular Instruments.)

"వింశతిర్నాడ్యః, ॰. నాడీయంత్రాణ్యప్యనేక ప్రకారాణి అనేకప్రయోజనాని ఏకతోముఖాని ఉభయతోముఖానిచ తానిస్రోతోగతశల్యోద్ధరణార్థం, రోగదర్శనార్థం అచూషణార్థం, క్రియాసౌకర్యార్థంచేతి, తానిస్రోతోద్వారపరిణాహాని యథా

[33-వ పేజీ చూడుము.

'అరవసంబారునదిన్ దరింపు'

రచయిత

"హరికథాసుధాకర"

పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులు

౧

పోరున నీదుపూర్వులు రిపువ్రజమున్ దునుమాడి రక్తపుం
జేరులదాటి యాంధ్రజనయిత్రి శుభాశిషముల్ గ్రహించి రా
కీరితిఁ గప్పిపుచ్చఁదగు కృత్రిమతన్ బ్రవహించు "సర్వసం
బారు"నదిన్ దరించు సదుపాయమెఱుంగవె నీవు సోదరా!

౨

దేశచరిత్రలోన నినదించెడి యాంధ్రుల పౌరుషంబు హ్రా
తోద్రేకమునన్ బ్రతిధ్వనులతో నిను మాటికి మేలుకొల్పి యా
వేశముఁ గూర్చుచో నిటు లుపేక్షయె నీకు? స్వధర్మసాధనన్
నాశనమైన మేలుసుమి! నాహితము న్వినుమయ్య సోదరా!

౩

మనయన్నంబునఁ బొట్టనింపుకొను 'పెర్యాళ్వారు' లీనాడు స్వా
ర్థనిదాఘంబున నాంధ్రవైభవశుభారామంబులన్ గాల్చు మా
యను గుర్తించితివా? అయినసరి, లెమ్మాలస్య మింకేల? నీ
ఘనతన్ జాటి విసంబులో నమృతమున్ గల్పింపరా సోదరా!

౪

ఎనలేనట్టి యశోధనం బునిచిపోయెన్ వీరుఁడౌ కృష్ణరా
యని స్వాతంత్ర్యకరాసి యాంధ్రులకు ప్రాపై తుంగభద్రాతటిన్
నిను నీభాగము నందు పంచుకొన నెన్నేసార్లు తద్వీచికా
స్వనముల్ పిల్చినఁ బల్కవేమి? బధిరంబా నీకయో సోదరా!

౫

తనకానాటి పరిస్థితుల్ విజయసంధానంబునం దడ్డులై
గనుపట్టన్ నిజగేహసీమకుఁ జనంగా తల్లిదండ్రుల్ వధూ
మాణియున్ నేర్పిన నీతిపారమున శుంభద్బాహుదర్పంబుఁ జా
పతిక్కన్న పరాయికాఁడు మనవాఁడే! యాంధ్రుఁడే! సోదరా!

ము ని మా ణి క్యం,

రచయిత
మునిమాణిక్యం
నరసింహారావు
(బి.ఏ.యల్.టి.)

* * *

ఆది సాయంసమయము. పశ్చిమ దిక్సతి ఎర్రని గన్నేరు పువ్వు వంటి చీరగట్టుకొని నిండు చందమామలాంటి బొట్టుపెట్టుకొని, చక్కని చుక్కలలాంటి పిల్లలమధ్య నిలబడి ఉండే సమయము.

పొద్దస్తమానము పొలాన ఉండి ఆ సమయానికి ఆవు ఇంటికివచ్చి తన దూడలమధ్య నుంచుని మాతృప్రేమను ఒలికిస్తూ ఉంటుంది.

పక్షులు గూళ్ళకుచేరి పిల్లలతో కిలకిలలాడుతూఉండే సమయము. ప్రకృతి అంతా ఒక మాతృమూర్తి అయి కనపడే సమయము.

మీరు మా ఇల్లును చూడాలంటే ఆసమయాన్నిరండి. ఎంత హాయి అయిన సమయమది. చల్లని సముద్రపుగాలి మీకు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తుంది

తలవంచుకొని నడువవద్దు. చూడండి, అటూ ఇటూ చూస్తూ నడవండి. తల్లులు పసిపిల్లల నెత్తుకొని గుజ్జనగూళ్లు పెడుతున్నారు. ఆమె తన పిల్లవాడి తప్పటడుగులుచూచి మురిసిపోతోంది. ఈమె తన బిడ్డ ముద్దు పలుకులను విని ఉప్పొంగిపోతోంది.

ఇవన్నీచూస్తూ ఆరోడ్డునే సరాసరి వెళ్లండి.

ఆహా ఎంత మంచి సమయము అది; ఆకాశంలో కృత్తిక కనపడుతున్నది. కృత్తికకు తూర్పుగా ఎర్రని రోహిణి మెరుస్తున్నది. దానికి సమీపంలో మృగశిర చుక్కలు మూడు ముచ్చటగా మిసమిసలాడుతూ ఉన్నవి ఆవల ఆర్ద్ర ఎర్రగా ప్రకాశిస్తూంది. ఆరు నక్షత్రాలముచ్చటైన సమూహంఅది

అయ్యో పిచ్చివాడా ప్రాణం లేని ఆ నక్షత్రసమూహాన్నిజూచి ముచ్చట పడుతున్నావా!

ఆగు.. ఆగు.

అదే మా ఇల్లు.

ఆ అరుగుపైన ఉన్నటువంటి, సజీవమైనటువంటి నక్షత్రమట్కాన్ని జూస్తూ కాస్త నిలవబడు. పిల్లలతోడిలాగ ముచ్చటగా ఉండే, ఆవిడే, దాచటం ఎందుకూ, ఆవిడే మా ఆవిడ.

ఏమిటీ ఆమెపేరు ?

సిగ్గుపడతాననుకొన్నారా? ఉంహు. గర్వంగా చెబుతాను మా ఆవిడపేరూ, రాణీసాహెబా, కాంతయ్యమ్మారావు జబ్దతుల్ యూకరాన్ సుల్తానా, బేగం.

చూడండి ఆవిడను. మా ఆవిడ అందమైన మనిషికాదూ? అవును. చక్కనిమనిషిమటుకు అవును.

చూడండి ఆవిడ అంత పొడుగూకాదు , అంత పొట్టీగాదూ సరీగా మట్టసంగా ఉంది. అంత అతి చక్కనిదీ కాదూ , అంత అనాకారీగాదు. కాని చూడటానికి మటుకు ముచ్చటగా ఉంటుంది. ఆవిడ అంత ఎరుపూగాదూ , అంత నలుపూగాదు ఆవిడది అదో తమాషాఅయిన రంగు. ఆరంగు ఈలాంటిదీ అని వర్ణించి చెప్పటానికి వీల్లేదు. అదేమిటో ఒక్క చక్కని శరీరచ్ఛాయఅది. మామంచి అందమైనచాయ.

ఇంటావిడను చూశారుగదా. ఇంట్లోకి వెళ్లండి. ఆ హాలులో పిల్లలు ఎక్కేసైకిల్సు రెండు ఉంటాయి. విరిగిపోయిన రెండు మూడు కుర్చీలు అతిథులను ఆహ్వానిస్తూ ఉంటాయి.

కొంచెం అటూఇటూ, చూస్తిరా కనపడతయి విచిత్రమైన వస్తువులు. తోకలు విరిగిపోయినా, పౌరుషంఏమాత్రం తగ్గలేదు, ఆ గుడ్లు ఉరిమి చూస్తూన్న ఆరెండు కుక్కలకూ. అవి మా ఇంటికి కాపలాగా ఉంటూ వున్నవి.

జూలు వేలాడేసుకొని, భయంకరంగా చూస్తూ అక్కడ పడుకున్నదే, అదే మాసింహము. దానికి ఈమధ్యనే ప్రమాదవశంచేత కాలువిరిగింది. మా చిట్టి ఇ కొం

T. Went-worth Pym. D. S. O. M. A. (British Medical Association)

యొ క్క ఉ జ్జ్వ ల త్వం

మాపాఠకులలో ఒకరైనను ప్రతి కాలాభిప్రాయమును తెలుపకుం డుటేని కామపురుషార్థవిషయక వ్యాసములను మరికొన్నిటిని మా పత్రమున ప్రచురింతుము.

—సంపాదకుడు.

* * *

పాదంవైపు ముడుచుకునివుంటాయి. చేతివేళ్ళు కొంచెం పెద్దవిగా వుంటాయి. ఆబిడ్డ చిన్నారికళ్ళు నీవైపు తేరిపారచూస్తాయి. కాని ఇంకా ఆచిన్నారికళ్ళకు చూసేశక్తి వుండదు. ఆబిడ్డచెవులు శ్రీకారాలలాగున సొంపైవుంటాయి. అవి రూపానికి శ్రీకారాలేకాని వానికి ఇంకా వినేశక్తివుండదు. ఆబిడ్డకు కితకితలుపెట్టడానికి మనం ప్రయత్నించవచ్చు. అట్లా ప్రయత్నించడం మన తెలివితక్కువతనాన్ని తెలియచేస్తుంది. ఏమంటారా ఇంకా ఆ బిడ్డకు స్పర్శజ్ఞానం ఏమీవుండదు. కొన్నివారాలు అతిక్రమించేవరకు ఆబిడ్డ చూడడం, వినడం, స్పర్శను అనుభవించడం అనేశక్తుల్ని పొందలేదు. అప్పుడైనా ఆబిడ్డకు పట్టుకోడానికి ఏదైనా చూపిస్తివంటే క్రిందపక్కనిపట్టుకోక పైదిక్కున పట్టుకుంటుంది. ఏమంటారా ఆ బిడ్డకు అంతా తలక్రిందులుగా కనిపిస్తుంది. మాసాలు అతిక్రమించినపిమ్మటనుగాని ఆబిడ్డకు ఈతలక్రిందులతనంపోదు. ఈతలక్రిందుల ప్రపంచంలో ఆబిడ్డ ఇట్లుకొంతకాలానికి కాని తలక్రిందులుకాదు. మీరు, నేను అందరమూ ఒకనాడు ఇట్లు తలక్రిందులుగా వుండినవారమే.

ఒకపుష్కరం గడుస్తుంది. బిడ్డ ఏబిడ్డఅయినా— మగ, ఆడవివక్షత లేకుండా— మార్పువస్తుంది.

పంద్రెండుపళ్ళు నిండినమగబిడ్డ! యౌవనప్రాదుర్భావం అయింది. చిన్నతనపుచేష్టల్ని క్రమంగా వదిలేస్తాడు. అతనికి తెలియకుండానే మార్పువస్తుంది. పురుషోచితమైన కృత్యాలు ఎన్నిటిమీదికో అతని మనస్సుపోతుంది. నీళ్ళు పోసుకోమని, మొగంకడుక్కోమని, చేతులు కడుక్కోమని, శుభ్రంగావుండమని ఇప్పుడు తలిదండ్రులు వుపదేశంచేయనక్కరలేదు. లోననుండి వుద్వేత్తుగ వుబికే వుత్సాహంపదో అతనిచే ఈపనుల్నుచేయిస్తుంది. నీవు నిశితంగా అతన్నిపరిశీలిస్తివంటే— కాని నిశితంగా పరిశీలించవలసిన అవసరమేవుండదు. పరిశీలించకయే చూచినమాత్రాన్నే— అతడు జుట్టు విషయంలో అతిశ్రద్ధచూపుతూవుండడం తెలిసివస్తుంది. చిన్నతనంలో ఏడ్చికాని తలదువ్వించుకోని అల్లరిపిల్లవాడు ఇప్పుడు ఏనప్పుడు ... ప్పుడు తలదువ్వామనివేడిస్తూ క్రమ... గా తానే దువ్వుకుంటూవుంటాడు ... తలదువ్వుకుని తోడిబాలురతో ... కోడానికి కుతూహలపడతాడు. కం... స్వరంలో మార్పువస్తుంది. ... యరానిగాంభీర్యంపదో ఆకంఠ... రాన్ని ఆవహిస్తుంది. వస్తుల్ని ... భోగావుండాలనేవాంఛ తీవ్రత... అవుతుంది. ఇన్నాళ్ళు వుంటు... వున్న ఆడపిల్లల్నిచూసి అసహ్యి... చుకోవడం అనేగుణం ఇప్పుడు ... మంగా తగ్గిపోతుంది. పైగా వా... అంటే ఒకవిధమైన అభిమా... పొడసూపుతుంది. ఈ అన్నిమా... ర్పులవల్లా నీవు అతనిలో యౌ... ప్రాదుర్భావంజరిగిందనీ అతడు ... హేను, పదహారుపళ్ళవాడు ఆయ... డనీ తెలుసుకుంటావు.

ఆతనిలో కలుగుతూవున్న మార్పుఅంతా ఏమిటి? ఈయౌ... వనప్రాదుర్భావకాలంఏమిటి? ... మపురుషార్థం యొక్క (సె... [Sex]యొక్క) వుజ్జ్వలత్వం. ఇ... టివరకు ఈసెక్సుభావం అతని... నిద్రాణమైవుండినది. ఇప్పుడు వు... లత్వంపొందింది. ఇక జీవితాం... వరకూ అది ఆతనితోనే వుండి... తుంది.

పంద్రెండుపళ్లునిండిన ఆడబి... జీవయాత్రలో మగబిడ్డతొక్కు... వచ్చిన మార్గాన్నే ఇంతవరకు ... బిడ్డకుండా తొక్కుతూవచ్చి...

గాని ఆలోచ్యకురావడంలో కొంచెం మృదుత్వము, నాజూకు కనిపిస్తుంది. మగబిడ్డకంటె ఒకటి రెండేండ్లు ముందుగానే ఆమెకు యౌవనప్రాదుర్భావం అవుతుంది. చిన్నప్పటినుంచీకూడా మగబిడ్డలకున్న చిక్కు ఈమెతో వుండదు. జుట్టునీళ్ళుపోసుకోమని, కాళ్ళుచేతులు శుభ్రంగా కడుక్కోమని, [illegible]చు మొగంకడుక్కొని బొట్టు [illegible]టుక పెట్టుకోమని మొగపిల్లలకు చెప్పినంతగా ఈమెకు చెప్పనక్కరలేదు. అతిబాల్యంనుంచి ఆడపిల్లలు తమ అలంకారప్రియత్వాన్ని వెల్లడిస్తారు. షోకుచేసుకోవడంలో [illegible] చిన్నప్పటినుంచీ సహజమైన [illegible]వుంటుంది. ప్రపంచానికి తన [illegible]ణంతో పనివున్నదనే విషయం ఆమె చాలచిన్నప్పుడే గ్రహిస్తుంది. అది ఈశ్వరాదేశం. ఆ [illegible] సెక్సుప్రభావం మగవారిలో కంటె ఒకటి రెండు ఏండ్లు ముందుగానే కనిపిస్తుంది. పదమూడుఏళ్ల [illegible]పైబడిన్నీ పద్నాలుగుఏళ్లకు లో[illegible]న్నీ ఆమె పుష్పవతి అవుతుంది. [illegible]నెలసరిఋతువే ఆమెకు యౌవనప్రాదుర్భావం అయిందనడానికి [illegible].

పురుషుణ్ణి చూడండి. అతడు పదహారు ఏళ్ళకి నూనూగుమీసాల రాత్నయౌవనుడు. పై పెదవిమీద [illegible]వడలమీద వెంట్రుకలు మొలవడానికి ప్రారంభిస్తాయి. కొంతకాలంవరకు అతడు వానిని అంతగు ర్తింపడు. కాని అతనిస్నేహితులు వ్యాపకోక నర్మగర్భంగా అతన్ని ఆక్షేపించడానికి ఆరంభిస్తారు. అప్పుడు అతడు మంగలివానిశరణు పొందుతాడు. ఆమీదట అది అతనికొక నిత్యకృత్యం అవుతుంది. బుజాలు ఎగుబుజాలుఅవుతాయి. వక్షస్థలం విశాలంఅవుతుంది. కాళ్లు పొడుగుగా సాగుతాయి. కంఠములో మాటలుపుట్టునాళము దాదాపు రెట్టింపుసైజుకు పెరుగుతుంది. కంఠస్వరంలోని గాంభీర్యం స్థాయీభావాన్ని పొందుతుంది. ఈమార్పులతో బాటే అతని వృషణములు పెద్దవై ప్రకృతిఅనుగ్రహించిన అండకోశములసంచిలో భద్రమై కాళ్లనడుమను పురుషాంగమునకు దిగువను వుంటాయి. అతడు అన్నివిధముల పురుషుడు.

ఇక యౌవనప్రాదుర్భావకాలంలో స్త్రీలో కానవచ్చేమార్పులు ఇంతకంటె ప్రస్ఫుటాలై వుంటాయి. ఆమె ఇప్పుడు మునుపటి వలె తలనుంచి పాదాలవరకూఒకే సదునుగావుండే విగ్రహంకాదు. ఆ విగ్రహానికి ఏదో ఒక కొత్తపోత వస్తుంది. ఆమె స్తనాలు ఉబికి ఉదుటైవుంటాయి. ఆమెనితంబాలు విశాలంఅవుతాయి. ఆమెకంఠం శంఖస్వరూపానికి దాయాది అవుతుంది. ఆమెచేతులు, కాళ్లు స్త్రీసహజమైన వంపుల్ని, వయ్యారాల్ని అలవరచుకుంటాయి. ఆ అతిలోకసౌందర్యానికి ఆమెమొగం సమగ్రత్వాన్ని కలిగిస్తుంది, ఆమె అన్నివిధాలా స్త్రీఅయినదనే విషయాన్ని-చాటుతుంది.

స్త్రీవిషయంలో పురుషునికు వలె పైకివచ్చే వృషణాలులేవు. అండాశయాలు ఇప్పుడు ఆమెశరీరంలో పనిచేస్తూవుంటాయి. స్తనాలలో, నితంబాలలో, విగ్రహంలో వచ్చినమార్పులు ఆమెకామపురుషార్థంయొక్క ప్రయోజనాన్ని పొందడానికి సంసిద్ధురాలైవున్నదనే విషయాన్ని లోకానికి తెలియచేస్తాయి.

[౧౫-వ పేజీ తరువాయి.]

రోగదీర్ఘాణిచ॥

(సుశ్రుత, సూత్ర, అ. 7)

నాడీయంత్రములు ప్రధానముగా ఇరువదివిధములు. ఇవి అనేకప్రకారములుగలవి, కొన్ని యొకేకైపున ముఖముగలవి, మరికొన్ని రెండుకైపులనూ ముఖముగలవి. ఇవి అనేకవిధములుగా నుపయోగింపబడును. స్రోతస్సులయందలి శల్యము లను దీయుటకును, రోగపరీక్ష జేయుటకును, స్రోతోద్వారములలోగాని, వ్రణాదులయందుగాని ఉండు చీము మొదలైన మలములను పీల్చివేయుటకును శస్త్రకర్మ, క్షారకర్మ, అగ్నికర్మ, ప్రక్షాళనము, ఔషధప్రయోగము మొదలగు కర్మలను సులువుగాజేయుటకును, ఉపయోగింపను. వీటిలావు పొడవు స్రోతోమార్గానుసారముగా నుండును.

యంత్రకర్మలు

"నిర్ఘాతన పూరణ బంధనవ్యూహన వర్తన చాలన వివర్తన వివరణ పీడన మార్గవిశోధన వికర్షణ ఆహరణ ఆంఛన ఉన్నమనవినమన భంజన ఉన్మథన ఆచూషణ ఏషణ దారణ ఋజూకరణ ప్రక్షాళన ప్రధమన ప్రమార్జనాని చతుర్వింశతిః। స్వబుధ్యాచాపి విభజేత్ యంత్రకర్మాణిబుద్ధిమాన్। అసంఖ్యేయవికల్పత్వాత్ శల్యానామితినిశ్చయః॥"

(సుశ్రుత. సూత్ర. అ. 7)

వెనుకకు ముందుకు కుదుల్చుట, నింపుట, కట్టుట, తెగగోసి పైకెత్తుట, గుండ్రముగాజేయుట, కదిలించుట, త్రోయుట, పెద్దదిచేయుట, వత్తుట, స్రోతోమార్గములను పరిశుభ్రపరుచుట, బలిమినిలాగుట, బయల్పరుచుట, బయటకు కొంచెముగా తెచ్చుట, పైకెత్తుట, వంచుట, విరుచుట, కెలుకుట, పీల్చుట, వెదకుట, బద్దలుకొట్టుట, తిన్నగాజేయుట, కడుగుట, ఊదుట, తుడుచుట ఇట్లు యంత్రకర్మలు ఇరువదినాల్గువిధములు. ... తుడు తనబుద్ధివిశేషముచే నింకను ఆలోచించి అనేకరీతుల యంత్రములను వచ్చును.

శస్త్రప్రణిధానమ్

"శస్త్రప్రణిధానం పునశ్ఛేదనభేదన వ్యధన... లేఖనోత్పాటన ప్రచ్ఛనసేవనైషణ క్షారజవ సశ్చేతి॥"

(చరక, సూత్ర. 11 అ. 55 శ్లో

శస్త్రప్రయోగమనునది ఛేదించుట, భేదించుట, పొడుచుట, కత్తిరించుట, చీల్చుట, పెరికివేయుట, కాటువేయుట, కుట్టుట, సూదులు, శలాకులు, గొట్టములు, జొనిపి శోధించుట, క్షారముచే పొక్కించుట, జలగలను గరిపించుట మొదలగునవి.

శస్త్రకృత్యములు

"ఉత్పాట్యపాట్య సీవ్యైష్యలేఖ్యప్రశ్ఛన ... ఛేద్యం భేద్యం వ్యధోమంధో గ్రహోదాహాశ్చేతి ... యాః॥"

(వాగ్భట. సూత్ర. అ 26, శ్లో 28

పెల్లగించుట, చీల్చుట, కుట్టుట, వ్రణమార్గమును పరీక్షించుట, గీచుట, చెక్కుట, పొడుచుట, ఛేదించుట, ... చేయుట, వేధించుట, కెలుకుట, పట్టుకొనుట, కాల్చుట అనివి శస్త్రకృత్యములు.

గీట్లుంచిన విషయమంతయు సాధారణముగా నాడీయంత్రములచేతను, సూచీ, కూర్చ యిత్యాది శస్త్రములచేతను ... పతగిన కర్మలను దెలుపును, ఇంకను సూచి, కూర్చ, త్రికూర్చ ఇత్యాది సాధనముల వర్ణన వివరింపతగియున్నది గాని ... భీతిచే వ్రాయజాలకున్నాను. నాడీయంత్రనిర్మాణము, ... భేదములు అష్టాంగహృదయమున గాని, సుశ్రుతమున గాని జూడవచ్చును.

ఒకవేళ ఇట్టియంత్రములుగాని, శస్త్రములుగాని పూర్వ... లేవనిగాని, ఇక్కడ జూపబడినవి నేటివాని కన్వయింప

గాని జెప్పువారికి ఇదుగో, సుశ్రుతుడు, [illegible] సమాధానము. ఇట్లు సందేహించువారందరకు [illegible] తగుసమాధానమును ముందుగానే జెప్పియున్నారు.

'అనేకరూపకార్యాణి యంత్రాణి వివిధాన్యతః।
...స్య కల్పయేద్బుధ్యా॥''

(వాగ్భట, సూత్ర. అ. 25 శ్లో)

యంత్రములు అనేక ఆకారములు, అనేక కృత్యములు [illegible]గా నుండును. కాబట్టి బుద్ధిచే బాగుగా నాలోచించి [illegible] కార్యముల కనుగుణముగా నిర్మించుకొనవలెను.

''సారూప్యాదాగమా దుపదేశాదన్యయంత్రదర్శ
న్యుక్తితశ్చ కారయేత్॥''

(సుశ్రుత, సూత్ర అ. 7)

కొన్నిటిని సారూప్యమువల్లను, కొన్నిటిని శాస్త్రజ్ఞానము [illegible], కొన్నిటిని గురూపదేశమువల్లను, మరికొన్నిటిని యితర [illegible]ముల జూచుటవల్లను, మిగిలినవి ఊహవల్లను జేయ [illegible].

మనవైద్యశాస్త్రమున ఇట్టిపనులకు తగుయంత్రసాధనములు లేవని వాదసౌకర్యమునకై, అంగీకరించినను, అవసరమునుబట్టి నూతనయంత్రపరికరముల నిర్మించుకొనుటకుగాని, [illegible]గాని శాస్త్రకారులు పైవిధముగా ననుజ్ఞయిచ్చియే [illegible]న్నారు. నేడు 'ఇంజక్షను'లకై వాడబడు పలురకములు [illegible] దేశకాలపరిస్థితులనుబట్టి అందరును పరిగ్రహింప [illegible]నుటకూడ శాస్త్రరీత్యా పైవాక్యములవల్ల సిద్ధించు[illegible]ది. ఈపరిస్థితులలో ఔషధమును శరీరములోనికి ప్రవే[illegible]బడు యంత్రసాధనము మనకులేదనిగాని, ఒకవేళ లేక[illegible] మరొకదానిని, పరిగ్రహింపరాదనిగాని చెప్పవారుం[illegible].

"The Nadı or tubular ınstruments are meant to serve many purposes and are of various kınds. They are open eıther at one or both ends and are used for extractıon of foreıgn substances from the natural outlets of the body and also as dıagnostıc apparatuses for inspectıon of dıseases ın the canals. They are the means of suckıng out fluıd-dıscharges, such as pus etc, from cavıtıes and they facılıtate the performance of other operatıons They vary ın length and dıameter ın proportion to the dıfferent sızes of the outer canals of the body, or accordıng to the varıety of the purposes to be served by them. The tubular ınstruments, of whıch twenty kınds are mentıoned, are to be used for fıstula-ın-ano, haemorrhoıds, tumours, abscesses, injections ınto the rectum, vagına and urethra, hydrocele, ascıtes, ınhalatıons, strıcture of Urethra and rectum and Cuppıng."

Yamınıbhushan Roy.

(The Presıdentıal address 7th All Indıa Ayurvedıc Conference, Madras)

రోగులకు పుష్టికొరకై నేయి, మాంసరసములు, జంతువులరక్తము, అండరసములు, పాలు ఇత్యాది ద్రవ్యములను పక్వాశయములోనికి ఎక్కించువిధమును సుశ్రుతుడు వర్ణించియున్నాడు.

ఆక్షేపములు_సమాధానము

ముందుజెప్పిన విషయములనుబట్టి 'ఇంజక్షను' అనగా ఔషధమునుగాని ఆహారమునుగాని శరీరాంతర్భాగములోనికి రక్తధాతువుతో కలియునట్లుగాగాని, వివిధాశయములలోనికి, మిగిలినధాతువులతో కలియునట్లుగాగాని, తగుపనిముట్టులో ప్రవేశపెట్టుటయనియు, ఈపద్ధతులు, ప్రాచ్యపాశ్చాత్య వైద్యశాస్త్రములయందు వివరింపబడి, శాస్త్రసమ్మతమై ఆచరణలోనున్న వేననియు నిర్ధారణయగుచున్నది.

ఇక నీవిషయము ఆయుర్వేదవైద్యశాస్త్రసమ్మతమే యగుచో, ఆశాస్త్రమునందు జెప్పబడిన సాధనములతో, ఆ ఔషధముల నేవాడక, నవీనపరికరములతో, నవీనౌషధములను, ఏల వాడుచున్నారను ఆక్షేపణరాగలదు. ఈప్రశ్నకు లోకప్రవృత్తియే సమాధానమీయగలదు. దేశకాలపరిస్థితులనుబట్టి మార్పునొందనిదేదియును లేదు. చైతన్యమయమగు లోకము యొక్క తెగక అభివృద్ధినొందుచున్నప్పుడు, లోకశ్రేయమునుగోరి ప్ర

వర్ధిల్లిన శాస్త్రములును అభివృద్ధినొందుచుండుట సహజము. విజ్ఞానము వెల్లివిరియుచున్న యీరోజులలో నేటిపరికరము లను, విజ్ఞానమును నిరాకరించి, వెనుకకుపోదలచుట 'ఏటికి యెదురీదుట' వంటిదగును. మునుపటి నాడీయంత్రనిర్మాణము కంటె, నేటి 'సిరంజి' నిర్మాణము నాజూకుగా నున్నప్పుడు, మనము దానిని వాడుట తప్పగునేని, ఇట్టి సౌకర్యములను ఉప యోగించుకొలేని మనము ఈకాలమున ఉండుటయే ఒకతప్పు గావచ్చును.

ఈ విషయమునగూడ శాస్త్రకారులు సమాధానము జెప్పి యున్నారు. మనశాస్త్రమునందు లేనివైనను, గుణకరమైన నూతనద్రవ్యములను గ్రహించి, మనము వాడవచ్చుననుటకు, పూర్వాచార్యులే మనకు ప్రమాణము. 'తదేవయుక్తం భైష జ్యం యదారోగ్యాయకల్పతే' అను చరకవాక్యము ఏమిచెప్పు చున్నది ? భావమిశ్రాచార్యుడు యెన్నిక్రొత్తద్రవ్యములను తనగ్రంథమునందు జేర్చలేదు? నేడు మనము నిత్యోపయోగ ములోవాడు ద్రవ్యములన్నియు మనదేశపువేనా? ఈవాదము నే నిలువబెట్టజూచినచో నేడు మనకుండెడి ఔషధద్రవ్యము లలో ఉపయోగకరమైన కొన్ని అమూల్యౌషధములనే విడువ వలసివచ్చును. నల్లమందు, ఫిరంగిచెక్క, కర్పూరం, వస, వాము, శేవల్ చిన్ని, అక్కలకర్ర వీటిని మనము విడనాడ గలమా? తుదకు మిరపకాయ, పొగాకు మనము వాడకుండ నుండగలమా? జగత్తునందు ఔషధముగా నుపయోగపడని ద్రవ్యమేది? సర్వమును ఔషధమయమే!! వాని ఉపయోగ మును గుర్తించి ఉపయోగించుకొనుటయే బుద్ధికుశలతగల వైద్యునిధర్మము. మానవబాధానివారణమే వైద్యశాస్త్ర ప్రయోజనము. మనకు లేనిద్రవ్యము లెక్కడివైనను ఉప యోగకరములైనచో, ఆయుర్వేద వైద్యశాస్త్రానుసారముగ వాటి రసవీర్యవిపాకాదులను పరిశీలించి వాడుటకు, ఈశాస్త్ర మర్యాదల నెరిగినవా రెవరును అభ్యంతరపెట్టజాలరు.

ముగింపు

సూదిమందులన్న ప్రజలలో కొంతవ్యామోహమును, వై ద్యులకు కొంతరాబడియు ఉన్నమాట వాస్తవము. అందుకని చీటికిమాటికి సూదిమందులనేవాడి, సూదికింతరేటుచొప్పున వసూలుచేయు వైద్యులును లేకపోలేదు. ఇంతకు నేనిక్కడ చెప్పబూనినది 'ఇంజక్షను' పద్ధతి ఆయుర్వేదజ్ఞులకు నూతన [illegible] అందు శిక్షితులైనవారు అవసరమునుబట్టి [illegible] హితమునుగోరి వాడవచ్చుననియేగాని, విచక్షణలేకుండ [illegible] సూదిమందులవాడమనియు, వాడుట మంచిదనియు జెప్ప[illegible] గాదు. అసలు యీపద్ధతి మంచిదికాదని వాదించు వై[illegible] లుగలరు. వైద్యపద్ధతులును గలవు. ఆవిషయము నే[illegible] చర్చింపబూనలేదు. ఇందు నమ్మకముండి వాడగోరువారి వి[illegible] మే నే దెలుపునది.

కొందరు ఆయుర్వేదముయొక్క ప్రాథమికసిద్ధాం[illegible] లేవో యెరుంగుటకుగూడ శ్రద్ధవహింపకయే, ఆయుర్వేదమ[illegible] అదిలేదిదిలేదనియు, అభివృద్ధిలేక అణగారియున్న పాత[illegible] ణమనియు ఒకవంక నిరసించుచు, మరొకవంక సుశిక్షితు[illegible] ఆయుర్వేదవైద్యు లేవయిన నూతనపరికరములనుగాని [illegible] యోగకరమైన యితరద్రవ్యములనుగాని వాడి, రోగుల [illegible] రించినచో, అట్టివైద్యము 'కలితీ' వైద్యమనియు, శా[illegible] జ్ఞానశూన్యులాచరించు సంచికట్టువైద్యమే స్వా[illegible] దమనియు వాదింతురు. ఇట్టి విమర్శకులు, విస్తృత[illegible] సంభరితమైన ఆయుర్వేదశాస్త్రముయొక్క మూలసిద్ధాం[illegible] నెరుంగ, యించుక శ్రద్ధవహించినను, ఆయుర్వేదప్రచా[illegible] సక్రమమార్గముల జరిగినను, ఈశాస్త్రము కేవలము మను[illegible] టికి మాత్రము ఉపయోగించునదేగాక, జీవజాలమునకం[illegible] సంబంధించిన వైద్యశాస్త్రమని, ఆయుర్వేదశబ్దము[illegible] అవయవార్థమునుబట్టియే తెలుసుకోగలరు. ("[illegible] విదంతి, వేత్తివా ఆయుర్వేదః"— అనగా ఆయు[illegible] పొందుట లేక తెలుసుకొనుటయే ఆయుర్వేదము) [illegible] అన్నివైద్యముల పరమార్థము 'ఆయుర్వేదమే' య[illegible] గ్రహింపగలరు.

సు	ఖరోగముల
వ	లన బాధపడు అన్ని వ
ర్ణ	ములవారు వేటూరి,
సుం	దరశాస్త్రిగారి సువర్ణ సుం
ద	ర రసమును వాడిన, శరీ
ర	మునకు బంగా
ర	మువలె కాంతిగలిగి
స	వా వ్యాధులన్నియు నిర్మూల
ము	కాగలవని విన్నవించు

మీ విశ్వాసపాత్రులు

ఆర్షరసాయనశాల,

ముక్త్యాల (కృష్ణా).

ముస్లింలీగు కార్యాలయద్వారమున బిచ్చపుగిన్నెతో నిలిచినకాంగ్రెస్

హిందూమహమ్మదీయ సమ్మేళనం

హిందూ మహాసభతో సంప్రదింపక కాంగ్రెస్ ముస్లిం లీగుతో రాజీపడి హిందూమహమ్మదీయ సమ్మేళనమును సాధింపజాలదు.

రచయిత

ఎ. వి. సీతారామయ్య, ఎం. ఏ., యల్. యల్. బి.

స్వరాజ్యసంపాదనకొరకు దేశములోని అన్నిపార్టీలవారు అన్నిజాతులవారు ఏకముగావాలని అందరూవొప్పుకుంటారు. అందుకుగాను కాంగ్రెసు—ఎక్కువమంది సభ్యులను తమపట్టీలలోగల రాజకీయసంస్థ— శక్తివంచనలేకుండా పనిచేయసంకల్పించుకొనినట్లు తెలియుచున్నది. ఈవివిధజాతుల సమ్మేళనసందర్భంలో హిందూమహమ్మదీయసమ్మేళన ఒకతీవ్రసమస్యక్రింద పరిణమించినది. కాని కాంగ్రెసు ఈసమస్యాపరిష్కారములో ఎంతవరకు బుద్ధికుశలత నుపయోగించి నిష్పాక్షికముగా సక్రమముగా ప్రవర్తించుచున్నదీ అనువిషయం ప్రతిహిందువుడూ ఆలోచించునని నానమ్మకం.

నాబుద్ధికి కాంగ్రెసు ఈసమస్యాపరిష్కారమునకుగాను, చాలతక్కువమంది ప్రాతినిధ్యముగల సంస్థయని తనేచెప్పునటువంటి ముస్లింలీగుకార్యాలయద్వారమున బిచ్చపుగిన్నెను పట్టుకొని యాచించుచున్నట్లు కనపడుచున్నది. మొదటినుంచీ హిందూమహమ్మదీయసమస్యాపరిష్కారములో కాంగ్రెసు తప్పుదోవనే నడచుచున్నదని ధైర్యముతో తీవ్రముగా ఆలోచించు ప్రతివానికిని తోపకమానదు. కాంగ్రెసులో హిందువులున్నారు. ముసల్మానులున్నారు. వేలకొలది! అటువంటిసమయమున హిందూమహమ్మదీయసభ్యులతో కూడుకొనిన ప్రముఖరాజకీయసంస్థ—కాంగ్రెసు, మహమ్మదీయులలో చాలకొద్దిమందికిమాత్రమే ప్రాతినిధ్యమువహించుచున్నదని తాముగ్రహించిన ముస్లింలీగుతో రాయబారములు ఏలజరుపవలసివచ్చుచున్నదో తెలియుటలేదు. నిజమైన హిందూమహమ్మదీయసమ్మేళనమునకు ముస్లింలీగుసభ్యులే కారకులుకాగలరని కాంగ్రెసునకు తోచినపక్షమైన వారు చాలకొద్దిమంది మహమ్మదీయులకు ప్రాతినిధ్యమువహించుచున్నారనిచెప్పుట హాస్యాస్పదము. ముస్లింలీగుసభ్యులు సంఖ్యలో ఎంతకొద్దిమంది మహమ్మదీయులకు ప్రాతినిధ్యము వహించువా

రనినప్పటి[illegible]హిందూమహ
మ్మదీయసమస్యాపరిష్కా
రమునకుమాత్రము వా
ముఖ్యులని బహిరంగముగా వొప్పు
ట కనీసధర్మము కాంగ్రెసునకు. హి
దూమహమ్మదీయ సమస్యాపరిష్కార
నకు బాసటకాగల మహమ్మదీయవర్గ
నకు వీరు ప్రతినిధులనిమాత్రము చె
వచ్చును. పరిపక్వమైన హిందూమహ
దీయసమ్మేళనమునకు అవసరమై
మంది మహమ్మదీయులకు ఈముస్లిం
సభ్యులు ప్రతినిధులనిచెప్పవచ్చును. క
పోయినయెడల కాంగ్రెసువంటి మ
సంస్థ రాయబారముజరుపవలసిన అ
రముకనుపట్టదు. తమసభ్యత్వపుపట్టీ
వేలకొలది మహమ్మదీయులు కలిగి
ఒక 'చిన్నవర్గము' నకు ప్రాతినిధ్య
వహించుచున్న ముస్లింలీగు సభ్యుల
హిందూమహమ్మదీయసమ్మేళనమునకు
యబారములు జరుపుచున్న కాంగ్రె
హిందూజాతియొక్క హక్కులరక్ష
కొరకు ఏర్పడియున్న ఒకేసంస్థయ
హిందూమహాసభను ఏలవదలివేసి
తెలియకున్నది? కాంగ్రెసు మహమ్మ
యులు మహమ్మదీయజనసంఖ్యకంతకు
ప్రాతినిధ్యమువహింపలేకున్న కాంగ్రె
హిందువులు హిందువులందరితరఫున ఎ
మాట్లాడగలరని కాంగ్రెసునకుతోచవ
ఆశ్చర్యముగానున్నది. హిందూమహ
దీయసమస్యాపరిష్కారమునకు ముస్లి
లీగుసభ్యులతోడి సంప్రతింపులే అవస
మైన ఎన్నోవేలకొట్లుబలముయిన సం
యగు హిందూమహాసభతో సంప్రదిం
వారిఅంగీకారముపొందనిదే ఎట్టిసమస
పరిష్కారమును నిరర్థకమైనదని కాం

గుర్తించుట అవసరము, మహాసభ అనుమతి లేకుండ కాంగ్రెసు ముస్లింలీగుతో ఎట్టిపరిష్కారమునకు వచ్చినను అది హిందువులకు ఆమోదకరము కాదు. హిందువులతరఫున మాట్లాడకలిగినది ఒక మహాసభయే గాని కాంగ్రెసుకూడ కాదని జాతీయనాయకులు ఎంతత్వరలో గుర్తించిన జాతికి ఈసమస్యాపరిష్కారమునకు కూడ అంతమంచిది. ముస్లింలీగునకు యిది వరకును యిప్పుడునుగూడ అనవసరమైన ప్రాముఖ్యత యిచ్చుచున్నది కాంగ్రెసే. హిందూమహమ్మదీయ సమ్మేళనమునకు [illegible]ముగా కొరకులు గాదగ్గ మూంజీ, సావర్కారువంటినాయకులు అనేకపర్యాయములు మహాసభయొక్క ఆశయములను తెలుపుచు ఈసమస్యాపరిష్కారమునకు తామెంతసుముఖులు గానున్నారో తెలియజేసియున్నారు. కాని కాంగ్రెసు మాత్రము ఈవిషయము గుర్తించదలచినట్లు కనపడదు. ఇప్పుడు ముస్లింలీగు పక్షముననే ముందంజవేసి కాంగ్రెసు హిందువులందరిపక్షమున మాట్లాడగలదనియు, కాంగ్రెసు ముస్లింలీగులమధ్య జరిగిన వొడంబడికను [illegible] మహాసభవారు నిరాకరించరనియును, కాంగ్రెసు ముందే హామీయివ్వవలయునని కోరియున్నారు. మహాసభవారు అంగీకరించని హిందూ మహమ్మదీయ సమస్యాపరిష్కారపు వొడంబడిక ఎందుకును పనికిరాదని గుర్తించినందుకును గుర్తించుటయేగాక అది కాంగ్రెసునకు చెప్పుటయును చేసినందుకు ముస్లింలీగును అభినందించవలసియున్నది. ఈ ప్రథముగా కాంగ్రెసు ముస్లింగీగుతో వొడంబడిక చేసుకొనుటకుముందు మహాసభవారితో సంప్రదించి వారిఅంగీకారమును పొందవలసిన అవసరమేర్పడినది. ఈసలహా సంవత్సరములక్రిందటనే హిందూనాయకులు ఇచ్చియున్నారు.

కాని కాంగ్రెసు యింకను అదేవిధముగ మహాసభనువదలి లీగుతో రాయబారములు జరిపి ఏదైన ఒకవొడంబడిక చేర్పరుచుకొనినచో దానివలన అనేకక్లిష్ట పరిస్థితులు ఏర్పడగలవు. ఇటీవల డాక్టరు మూంజీ తెలియపరచినవిధముగా వొడంబడికను సమర్థించు కాంగ్రెసుహిందువులును వొడంబడికను నిరసించుమహాసభహిందువులును పోరాడుట తటస్థించును. జిన్నాప్రభృతులకు తృప్తికరముగా వొడంబడిక గావించుకొనుటలో రాజకీయపుటెత్తుగలదని కొందరనుకొనవచ్చును ఇప్పుడు జిన్నా ప్రభృతులకు తృప్తికలిగించిన రేపు ఫేడరేషను నెదిరించుటలో వారు కాంగ్రెసునకు తోడ్పడెదరని అనుకొనినపక్షమున అదిఅనవసరమని కూడ తెలియగలదు. ఎందువలననగా డాక్టరు మూంజీ చూపినవిధముగా భారతశాసనసభలో హిందువులే యెక్కువమంది సభ్యులు గానుండుటయు, అందువలననే సింధురాష్ట్రమును విడదీయుటయు, రాష్ట్రప్రభుత్వములకు అధికారములుయిచ్చుటయు జరుగవలెనని జిన్నా కోరుట జరుగుచున్నదని తెలియగలదు. ఇటువంటి పరిస్థితులలో యింతఅవమానకరమగు విధానము కాంగ్రెసుఅవలంబించుట కేమికారణమో తెలియకున్నది.

ఇప్పటికిని మించినదిలేదు నిజముగా హిందూమహమ్మదీయ సమ్మేళనమే కావలయునని కాంగ్రెసు కోరినపక్షమున, హిందూసభనాయకులను, ముస్లింలీగు నాయకులను ఒకచోటచేర్చి తనకు (కాంగ్రెసునకు) గల పలుకుబడి బుద్ధికుశలత వినియోగించి కార్యము కొనసాగించుట కాంగ్రెసునకు తగియున్నది. అదియే క్లిష్ట సమస్యాపరిష్కారమునకు సరియైనమార్గము. అప్పుడే రెండుజాతులయొక్క మతసాంఘిక రాజకీయహక్కులు రక్షింపబడి నిజమైనసమ్మేళన మేర్పడగలదు.

ఇటీవలనే ఎక్కడో చదివినట్లు జ్ఞాపకము ప్రపంచశాంతి కావలయుననినచో హిట్లరు, ముసోలినీ, స్టాలినులను సమావేశపరచి సంప్రతించుకొనునట్లు చేసినయెడల కొంతవరకు ఆశవుండునని లాన్సుబరీ వ్రాసియున్నాడు శాంతిసమావేశములు, శాంతిప్రచారములు, జాతిసమితి సమావేశములు నిరర్థకములు. తగుసమస్యాపరిష్కారము ఎవరిహస్తములందిమిడియున్నదో గ్రహింపక అనవసరపుసమావేశము లెన్నిచేసిన నేమిలాభము ?

అదేవిధముగ నిశ్చితమైన హిందూమహమ్మదీయసమస్యాపరిష్కారమే కావలయునన్నచో కాంగ్రెసు తనపలుకుబడితో జిన్నా, మూంజీలను ఒకచోటచేర్చి ఒకరిఅభిప్రాయమును ఒకరు గుర్తించునట్లుచేసి ప్రయత్నించిన లాభముండును. జిన్నా-మూంజీలు సంప్రతించి ఏర్పాటు చేసినవొడంబడిక హిందూమహమ్మదీయ సమ్మేళనమునకు పునాదివేయుగలదుగాని సుభాషబాబు, జవహరిలాలు మరియితర గాంధిగారి ప్రతినిధులు వెళ్ళి ఏర్పరచినను ప్రయోజనముండదు. దీనిని కాంగ్రెసు ఎంతత్వరలో గుర్తించిన నంతమంచిది. అంతవరకు సమస్యాపరిష్కారము కాగితము పైననే.

భాగ్యవంతులు బీదవారిని గురించి ఆలోచనచేయకపోతే కలిగే ఫలితం

మనదేశంలో సామ్యవాద ప్రాబల్యం

సామ్యవాదధర్మాలన్నీ పూర్వం మన ఆచార వ్యవహారాల్లో ప్రచ్ఛన్నమై వుండేవి ధనతత్వంమీద ఆధారపడిన బ్రిటీష్ ప్రభుత్వం ప్రచ్ఛన్నమైయుండిన సామ్యవాదధర్మాల నన్నింటిని ప్రలుప్తముచేయ ప్రయత్నించినది. ఇందుకు రోషించి సామ్యవాద దేవత నేడు భారత దేశమున ప్రత్యక్షమై ప్రత్యక్ష కార్యాచరణకు కడంగుచున్నది. దీనివలని దుష్ఫలితాలు తప్పించుకోవాలనుకొన్నచో ధనవంతులు ఏమిచేయాలి ?

రచయిత:

జమిలి నమ్మాళ్వార్

దేశంలో సామ్యవాద ప్రచారం చాలా హెచ్చిపోయినది. కాంగ్రెసు మహాసంస్థలోకూడా చీలికలు ఏర్పడి, యువక్షులంతా సామ్యవాదులైనారు. ప్రతిసభలోను, వీరున్నట్లు చూపించుచూనే యున్నారు. ఇంకు ముఖ్యంగా దేశానికై అన్నివిధాల త్యాగంచేసి, జైలుకువెళ్ళివచ్చి, కాంగ్రెసు ప్రభుత్వాలు అమలులోనికి వచ్చినతరువాతకూడా, ఏవిధమైన జీవనసదుపాయాలు లేనివారు హెచ్చుమంది. కాంగ్రెసువారు, ప్రభుత్వాలుకూడా యీ దేశభక్తులను సరిగా మాడడంలేదు. వీరిశక్తియుక్తుల్ని దేశోపకారకముగా జేయు కార్యక్రమమే లేదు. వీరియునికే మఱచినారేమో అని సందేహము కలుగుతూవున్నది. ఉపయోగించుకుంటే వీరిశక్తిసామర్థ్యాలు సామాన్యవిషయాల్లో, నిర్మాణకార్యక్రమంలో దేశాన్ని అన్నివిధాల అభివృద్ధిలోనికి తీసికొనిరావడానికి, అవసరమైతే దేశం నిమిత్తం మాన,ధన ప్రాణాలను త్యాగం చేయడానికి యుపకరిస్తాయనే విషయము పాఠకులు ఎఱుగనిది కాదు.

ఇట్టి పరిస్థితులలో వారియందు ఒకవిధమైన నిస్పృహ కలుగడంలో ఆశ్చర్యపడ నవసరము లేదు. ఈదేశభక్తులు, గత యుద్యమాలలో దేశమంతా ప్రచారంచేసి, పరిస్థితులు చూశారు. దేశంలో దారిద్ర్యదేవతానృత్యం కన్నులారచూచినారు. వీరిలో చాలమంది ఆదారిద్ర్య దేవత బిడ్డలుగానే యున్నారు.

ఈ పరిస్థితులన్నీ చూచినప్పుడు, బుర్రగల ప్రతివాడు ఆలోచింపకపోడు-వీటికి యున్న కారణాలు. బ్రిటిషు ప్రభుత్వం వచ్చినతరువాత, దేశంలో నలుగురి దగ్గిరాయుండేధనమంతా, ఏదోకొద్దిమంది చేతులలోకి పోతున్నదనీ, భాగ్యవంతులు యింకా భాగ్యవంతులవుతున్నారని, బీదవాండ్లు యింకా బీదవాండ్లు

కాలహం ...
వేళ అ...
శంలేదని
రు గ్రహించారు. నిజంకూడా అం...

పూర్వం మనదేశంలో సత్రా...
సావిళ్లు, దేవాలయాలు, అతిథిపూజ...
చదివింపులు, పసుపుకుంకాలు, పర్వా...
ర్వలు ఉండేవి. వున్నడబ్బును నాల...
ధాలుపంచి,ఒకభాగం ధర్మంచెయ్యా...
ఒకభాగం అనుభవించాలనీ, ఒకభా...
భూస్థాపితంచేయ్యాలనీ, ఒకభాగం ...
పారంలో పెట్టాలనీ నియమాలు-వా...
శ్రమాలపద్ధతులు, యివన్నీ ఒకవిధం...
కష్టకాలంలో వున్నవాడిని అదు...
నికి, ఖర్చులో వున్నవానికి సహా...
వుండడానికి,డబ్బు ఒకచోట పేరు...
కుండా పదిమందిచేతులలో ఆడుచు, ద...
ద్ర్యం తగ్గడానికి ఏర్పడ్డఆచారాలు. ...
న్నీ ఇప్పుడు తారుమారైనాయి, ఎ...
వాడేయునాతీరే అన్నట్లు పరిస్థితు...
మారినాయి.

ధనవంతుడు రోజురోజుకు మిక్కి...
ధనవంతుడవుతున్నాడు. మేడలకు ...
మేడలుకట్టు[illegible]యున్నాడు.భోగ...
అనుభవము[illegible]లకు ...
లేదు. బీదలగోడు అతనికి పట్టనేవ...
లేదు.

బ్రిటిషుప్రభుత్వంకూడా [illegible]
భుత్వం. ధనవాదతత్వ[illegible] ఆధా...
పడియున్నది. ధనసంపా[illegible] ...
సామ్రాజ్యాన్ని నిర్మించి, [illegible]
లోనై దానినికాపాడుకొంటూవున్న...
ఈసామ్రాజ్యంవలన ధనసంపాదన ...
చేస్తుందనేవిషయం తెలిసినవిషయం. ...
కొలది లాభంసంపాదిస్తున్నమాట ...
ము. తమసంపాదనకు సహాయంగా...
డడానికిగాను మనదేశంలోకూడా ...
కార్లసు సృష్టించింది. ఇలాంటివా...

యించేనేతప్ప, తమస్వంతకార్యక్రమం సక్రమంగాజరుగదు. దేశస్థుడిచేత ఒక రూపాయి తినిపించి, తాను పదిరూపాయలు తినవచ్చును. ఒకస్వదేశస్థుడికి నెలకు రు 4000-లు జీతంయిచ్చి, అట్లాంటివారిని నూరుమందిని తమవాంని పోషించుకోవచ్చు ఒకఫ్యాక్టరీ నిర్మించి అందులో భారతీయుడికి లాభంచూపించి, తమదేశంలో నూరుఫ్యాక్టరీలకు పని కల్పించుకోవచ్చు. చౌకగా ముడిసరుకులు కొని తమదేశంలో తయారుచేసి తమస్వాధీనంలోవున్న మనహిందూదేశంవంటి దేశాల్లో హెచ్చుధరకు అమ్ముకోవచ్చును. ఈవిధంగా లాభాలను సంపాదించావంటే, పరాధీనదేశాల్లో కొంతమందిని బుద్ధిపూర్వకంగా ధనవంతులనుచేసి, వారిని తమక్రిందవుంచుకొని ఆటసాగించడం విదేశపాలకులపద్ధతి.

మనదేశంలో, యీబ్రిటిషువారు ప్రభుత్వం రాకముందు, షావుకార్లులేకపోలేదు. ఇప్పటికంటె మొత్తంమీద హెచ్చుమంది, హెచ్చుధనవంతులు వుండినారని చెప్పకతప్పదు. కాని అప్పటికి, యిప్పటికి ఒకటేభేదం. అప్పుడు ఎంతధనవంతుడైతే అంతధార్మికగుణం కలవాడుగా వుండేవాడు. దయాధర్మాలు ధనంతోపాటు పెరిగేవి. తనవద్దధనం 'పరోపకారాయ' యన్నట్లుగా, తానొకధర్మకర్తగా వుండేవాడు. అతనికి ధనంఒకబరువుగాకూడాతోచేది. సమయంవచ్చినదంటే, ఒకయజ్ఞమో, యాగమోచేసి, 'యావత్సంపద, మృత్పాత్రశేషమవేత్ విభూతిం' అను స్థితిలోనికి వచ్చేవారు.

బ్రాహ్మణులకు నిత్యకృత్యములుతప్ప ఏపనిలేదు. క్షత్రియులకు ధర్మపరిపాలన తప్ప ఓడిపోయినవారిని తమఅడుగుమడుగులలో వుంచి, వారిసర్వసంపదలు ఏటేటకొ లాగుకోడంలేదు. ఎప్పుడన్నా పిలిచినపుడువచ్చి, నజరాయిచ్చుకుంటే చాలును. వైశ్యులకుధర్మకర్తృత్వమే-పైన జెప్పినవిధాన. శూద్రులకు భూదేవతారాధన. దేశంలో కాడికవ్వం ఆడేది కరువుండేదికాదు. ఏవూరిలోచూచినా భోజనానికిసత్రం, పండడానికిమఠంగాని దేవాలయంగాని యుండేవి. ఏగృహస్థుచూచినా, సమయానికి ఎవరువస్తారా, వారికి ఆపూటకు అతిథిపూజచేసి, ధన్యులవుతామా అని యింటిగడపదగ్గర కాపలాకాచేవాడు. అవి పూర్వపుపరిస్థితులు. ఇప్పుడో పరిస్థితులన్నీ తారుమారైనాయి బంగారు తాళపుచేతులు, తాళపుగొలసులతో వుండేవాండ్లయిండ్లముందర బిచ్చగాడిని చూచేవారులేరు. ఇప్పటి షావుకారులు, యీవిషయంఏమైనా ఆలోచించిరా? ఈపరిస్థితులకు కారణాలు, ఇందులకు నివారణోపాయాలు వారిమనస్సులకెప్పుడైన తగల్తున్నవా?

గ్రామాదులలో కరువులువచ్చినప్పుడు గ్రామంలోవారే గింజలుకలవారిండ్లకుపోయి పంచాయించి గింజలుతెచ్చికొన్నారనీ, యివ్వకపోతే దోచేసేవారనిన్నీ అట్లాంటిసందర్భాలలో ప్రాణహత్యలుకూడా జరిగేవనిన్నీ మాతండ్రిగారుచెపితే విన్నాము. కాబట్టి భాగ్యవంతులు, బీదవారినిగురించి ఏవిధమైన ఆలోచనచేయక నిద్రపోతే కలిగేఫలితం పైనచెప్పినదే.

ఇప్పుడు మనదేశపరిస్థితులు అలాగే వున్నయి. ఆకలిమంటలు బాగా మండుతున్నాయి, ధనవంతులు మాట్లాడకుండా మూగనోముపట్టారు. దానిఫలితం—సామ్యవాదం.

ముంతమామిడికాయ జీడినికూడా మించివుంటుంది వియ్యపు జీడి

వియ్యపు జీడి కూడదు

వియ్యపుజీడి కూడదు—గతికితే అతకదు అనేసామెతలోని సాంప్రదాయక ఆచారానికి నిదర్శనమైన కథ.

రచయిత:

అవ్వారి వాసుదేవశాస్త్రి

సాయంత్రం. షుమారు ఐదుగంటలౌతుంది. ప్రశాంతమైన చల్లని పైరుగాలి వీస్తున్నది, పురమందిరానికి సమీపంలో ఒకయిల్లు. ఇంటిముందు చిన్నతోట. వెంకట్రావు బొనుపోలుకువెళ్ళాలని ముస్తాబు అవుతుంటాడు. తల్లి యిట్లా హెచ్చరిస్తుంది. "అబ్బాయీ! మామయ్య మన మనుకున్న విషయాన్ని గురించి ఏమన్నా ఆలోచిస్తున్నాడూ? మళ్ళీ యీమధ్య ఉత్తరంరాసినట్లే కనపడదే".

"ఆయన యీవిషయంలో ప్రయత్నం చేస్తూనే ఉంటాడని నానమ్మకం. అయితే ఆప్రయత్నం మనకెందుకు తెలుపలేదంటే; ఆయనదొకస్వభావం. చేసేప్రయత్నం ఏమైనా సఫలంఅవుతుందనితోస్తేనేగాని ఇతరులకుచెప్పడు. అందుకని ఉత్తరంరాయలేదనుకుంటా".

"ఏమో ఏంప్రయత్నమో? నామనస్సుమాత్రం చాలాతొందరపడుతున్నది. ఏదన్నా తొందరగా తేలిపోతే బాగుంటుందని".

"అవును. మనమనుకున్నవన్నీ అనుకున్నట్లు జరుగుతవీమరి. వేళరావాలి, సరే నేనుబొనుపోలుకువెళ్ళివస్తా" అని బయలుదేరివెళ్ళాడు. ఆ మాతృదేవతమాత్రను అట్లే చింతాక్రాంతురాలై కూర్చొని ఆలోచిస్తున్నది. కొడుకుకింతా యిరవై ఏళ్ళయినా సరిగానిండలేదు, ఎంతో అప్పుడేకొడుకుపెళ్ళికి ఆమెకింత చింత. ఎన్నివేదాంతవాక్యాలు స్మరిస్తే ఏం. ఎంతమంది ఎన్నిధైర్యపుమాటలు చెబితేఏం. ఆమె అధైర్యంమానలేదు. మాతృహృదయంకాదూమరి, కొడుకూ, కోడలూ ఇద్దరూ కాపరంచేస్తుంటే తాను చూడకపోతానేమోనని;

ఎందుకో హిందూస్త్రీలకింతతొందర? పుట్టినప్పటినుంచి పెళ్ళో పెళ్ళో అని. వాళ్ళు ఎట్లాజీవిస్తారో అనే ఆలోచన గూడలేదు. పెళ్ళిఆలోచనవొకటే వాళ్ల ముందు తాండవించేది.

* * *

మరునాడుదయం.

"అమ్మా! మామయ్యవుత్తరంరాశాడు. ఇప్పుడేవచ్చింది".

"ఏంరాశాడునాయనా! కవరువిప్పి చదువు".

బెజవాడ,

చిరంజీవి వెంకట్రావుకు ఆశీర్వచనములు.

తచ్ఛేదశమిరోజున మాయింటికి ఒ వ్యక్తివస్తాడు. ఆయన రాజమంత్రి మాడిపార్టుమెంటులో ఒకఉద్యోగి. ఆలోచనే నెరవేరితే ఆయనే మీమామగారుకావాలి. ఆయనను మిక్కిలిగౌరవంగాచూచి తగుజాగ్రత్తతో కుశలప్రశ్నలు సంభాషించి పంపితే తక్కిన సర్వవిషయాలు నేను ఉచితరీతిని ఇక్కడమాట్లాడెదను. అక్కడ ఆయనను ఎట్లాగౌరవించేది వగైరావిషయాలు సర్వమూ తెలిసిన మాఅక్కగారికి నేను వేరేతెలుపనక్కరలేదు.

గ్రహింపుము.

రామకృష్ణరావు.

"నీవుచెప్పినమాట నిజమేరా. వాడో యీ ఆలోచనలో నేవున్నాడు. గనుకనే. ఎప్పుడూ ఆయనొచ్చేది? తరువాత ఇంకా సరే అవకాశముందిగా. మర్యాదలకేమి? ఎట్లాగో నాచేతనైనట్లుచేస్తాగానీవుమాత్రం ఆస్తిపాస్తులవిషయం తొందరపడి ఏమీ మాటయివ్వకు. మంచిచెడ్డలు అన్నీ మామామయ్యే చూస్తాడు. వివరాలు ఆయనకుగాని బాగా తెలవని చెప్పు".

"సరే ఏదోచేస్తానులేకాని అప్పసంగతిగా. నీవన్నీ బి. సి. నాటి ఆలోచనలు. అసలీకాలంలో ఆస్తిచూసేదెవడు?"

"ఆ! అట్లాఅనకు. చదువుతోపాటు అదీఆలోచించేదే."

* * *

చిన్నప్పటినుంచీ వెంకట్రావు మంచివుం, సంధ్యావగైరా మంచిచెడ్డలన్నీ మామే చూస్తున్నాడు. ఆయన బెజవాడలో ఎలెక్ట్రిక్ కంపెనీలో 50 రూ॥

లు తెచ్చుకుంటున్నాడు. ఆయనే పెళ్ళిపేరంటముగూడా చేద్దామని సంకల్పించాడు. ఆ మంచియిల్లు, వాకిట్లో సామాన్యమైనతోట తప్ప వెంకట్రావుకి పెద్ద ఆస్తులేమీ లేవనిచెప్పాలి. ఎందుకంటే పిత్రార్జితమైన తక్కినఆస్తి అంతా అతనుచదివిన బి. ఏ. అప్పుకు సరిపోయేదిగావుంది కాబట్టి. ఆ అప్పే ఇప్పుడుతీర్చేట్లయితే యిల్లూ, తోటా మాత్రమే మిగులుతవి. ఇట్టిపరిస్థితుల్లో ఎట్లాగో తాంత్రికంగా పెళ్ళిచెయ్యాలి మేనల్లుడికి. ఎట్లాగని ఆలోచన. చాలా తన్నాగాలువేసిచూశాడు. ఇంకాప్రయత్నిస్తున్నాడు. ఏమౌతుందో?

* * *

అనుకున్న దశమినాటికే కన్యాదాత వచ్చాడు. భోజనంవగైరా ఏర్పాట్లన్నీ సక్రమంగా, మర్యాదగా వారింట్లోనే ఏర్పాటుచేశారు. ఆయన ఆరోజు 10 గంటలకొచ్చి ఆరోజంతావున్నాడు. భోజనం, విశ్రాంతి, ఫలహారం వగైరా కాలక్షేపాలతో పగలుగడిచిపోయింది. రాత్రికూడ ఎక్కడికి వెళ్ళనేలేదు. వెళ్ళకుండావుంటేటట్లే ఏదోకాలక్షేపంచేశారులెండి, తల్లీకొడుకూగూడా. ఎక్కడికైనా వెళ్తే తమఆస్తిబండారం బయటపడుతుందని వాళ్ళభీతి. పిల్లవాడిని, చదువులో తెలివితేటలువగైరాచూచి ఆయన పెళ్ళి ఆస్తివగైరావిషయాలు మేనమామతో ఆలోచిస్తే ఆయన అప్పువిషయంమినహా తక్కిన అన్నివిషయాలూ యథార్థమేచెప్పాడు. ఆయన సరేనని పెళ్ళి సామాన్యమైనకట్నం నూటపదహార్లూ, మామూలుగాఇచ్చే పట్టుగుడ్డలు, వెండిసామానులువగైరా ఇచ్చేఏర్పాటుతో మరలవచ్చి ''తథాస్తు'' అనుకొని ముహూర్తనిర్ణయంచేసుకొని వెళ్ళాడు. పెళ్ళిలో యీవిషయమంతా కన్యాదాతకు విశదమైంది

అలకరోజున వీళ్ళడిగిన బంగారుచేతిగొలుసువగైరా యివ్వలేదని వీళ్ళకుకోపంవచ్చింది. ఇట్లా మోసపుచ్చిందిగాక అలకకట్నం ఇవ్వలేదనికోపమా? అని వీళ్ళకుఅనిపించింది. ఎందుకు ఇచ్చామని వాళ్ళనుకుంటే ఎందుకుచేసుకున్నామని వీళ్ళనుకుంటేపరిస్థితి ఏర్పడింది. చివరకిట్లా పర్యవసానం తేలింది. మూతివిరుపులతోటి, ముఖంచిట్లింపులతోటి ఎట్లాగో ఐదురోజులు గడిచిపోయినవి. మూడునిద్రలకు కోడలిని తీసుకుపోయినప్పుడు తోడేవెళ్ళినవాళ్ళకు వీళ్ళకు మాటలు మాటలుపెరిగి కలహమయింది. మళ్లీ వీళ్లు మూడునిద్రలకుపోయినప్పుడు మంగళహారతిలో డబ్బుపెట్టడందగ్గిర తగాయిదా వచ్చింది. మనస్సులు సరిగ్గాలేనప్పుడు తగాయిదాకు బీజమే ఉండనక్కరలేదు.

దాంతో దీనితో మొత్తంమీద మనస్సులో క్రోధలు బాగాపెరిగిపోయినవి. దానితో వాళ్లు ఏడాదిలోపల తీసుకువెళ్తామని జాబురాసినా సమాధానంలేదు. ఇంకేవిషయంరాసినా సమాధానంలేదు. గప్‌చిప్. ఎక్కడిదొంగ లక్కడే. ఆడపిల్లనిచ్చినవాళ్లు కొంచెం అణిగిమణిగి ఉండకూడదూ? అని వీళ్ళఅభిప్రాయం.

ఎంత ఆడపిల్లనిచ్చినా వీళ్లుజేసినపనికి వీళ్ళకింకా అణిగిమణిగి ఉండాలా? అని కన్యాదాతలభావం. యీభావాలతోటి భగ్నమనోరథులైనారానూతనదంపతులు.

తరువాత ఆప్రక్క ఇంటివాళ్ళమాటలు కొంచెంఆలకించండి. ''చూచారా పాపం. ఆవెంకట్రావుకాపరం ఎట్లా భగ్నమైందో'' ''కాదూమరి. ఆవియ్యంకుడు మాడటానికివచ్చినరోజున ఎక్కడికీపోకుండా వాళ్ళింట్లోనే భోజనంవగైరా అన్నీ ఏర్పాట్లూచేస్తేను మనపెద్దలు ఊరికేచెప్పారూ? వియ్యపుజీడికూడదనీ, గతికితే అతకదనీ, అతికినా యిలాగే ఉంటుంటుందనీ''.

''ఆ! అలాగా! ఆవియ్యాలవారివిందునే వియ్యపుజీడి అంటారా ఏం? పాపం ఆవిడకేం తెలుస్తుందండీ ఈవిషయం. ఇది వరకు ఆడవియ్యాలందిందా? మగవియ్యాలందిందా? పోనీ వచ్చిన ఆవియ్యంకుడికైనా తెలియకపోయిందా యీవిషయం?''

''ఆ! ఇంగ్లీషువాసనేతప్ప తెలుగు సంప్రదాయాల వాసనైనా ఎరుగని ఆయనకేం తెలుస్తుంది. పాపం''.

''ఆ! అదాకథ? ఈజీడి మామిడికాయజీడినికూడ మించిపోయిందే?''

[illegible]యముక్కలు, [illegible] పూదలైన మధురద్రవ్యాలు [illegible] ద్రవ్యాలున్నూ. ఉత్సవంచూడ్డానికి [illegible]చ్చినవారి అందరికీ [illegible]దంఇస్తారు. ప్రసాదం ఇచ్చిన [illegible] ఆరపుచుట్టాలు, స్నేహితులు [illegible]తారు. దగ్గిర చుట్టాలుమాత్రం [illegible]టారు. పాటలుపాడి, సంగీతంపాడి [illegible] రాత్రిఅంతా వారుజాగారంచేస్తా [illegible] విందుభోజనాలు సాగు [illegible]కి బంధువుల్ని, పరిచితుల్ని [illegible]స్తారు. విందుచేయడం అంతముఖ్యం కాదు. రాత్రిజాగారం, వేడుకమాత్రం ముఖ్యం. [illegible]జన్మసంబంధమైన ఈప ర్వం హిందువుల ముఖ్యమైనపర్వాల్లో ఒకటి. మాళవదేశంలో ఈసందర్భంలో కృష్ణవిరోధిఅయిన కంసున్నికూడా పూ జించడం విచిత్రం.

మద్రాసులో శ్రీకృష్ణజయంతి

మద్రాసులో వైష్ణవసంప్రదాయం గల ఇళ్లల్లో కృష్ణాష్టమిపర్వాన్ని భక్తి [illegible] జరుపుతారు. రోజంతా [illegible]టారు. ఇంటినిండా జేగు రు, ముగ్గులు పెడతారు. సాయంకాలం కృష్ణవిగ్రహానికి పొన్నపువ్వుల్తో పూజచే స్తారు. పద[illegible]రుపిండివంటలు చేసి నైవే ద్యంపెట్టి విందుభోజనాలు సాగిస్తారు.

ఆంధ్రదేశంలో ఇది ఉట్లపండగ

ఆంధ్ర[illegible]లో ఈపండగ జరపబడే [illegible] '[illegible]' గ్రంథ క[illegible] వర్ణిస్తున్నారు: 'శ్రీకృష్ణుని జన్మదినో[illegible] ప్రతిగృహమందును జరు పబడుచున్నది. సాయంకాలమందు శ్రీ కృష్ణుని విగ్రహము నూరేగించుదురు. శ్రీ కృష్ణుడు బాల్యమందు గొల్లలయిండ్ల లో [illegible] పాలు వెన్నను దొంగి లించిన దుడుకు[illegible]చేతలకు నిదర్శనముగ వీధు లలో ఉట్లుపెట్టి వాటిని జనులచే గొట్టిం చు వేడుకలు నేటికిని జరుగుచున్నవి. [illegible] ఆంధ్రదేశమందంతటను విరివిగా [illegible]న్నది.'


కృష్ణాష్టమిని వాడుకలో ఉట్లపండుగ అని, ఉట్లసంబరమని, ఉట్లతిరునాళ్ళ అని అనడంవుంది. కృష్ణాష్టమి శ్రీకృష్ణు ని జన్మసంబంధమైనపర్వం కాబట్టి అత ని బాల్యక్రీడలైన ఉట్లమీది పాలు పెరు గు వెన్నదొంగిలించుటలను అనుకరించే, జ్ఞప్తికితెచ్చే ఉత్సవాలనిచేయడం ఎంతే నా సముచితంగావుంది. ఉట్లసంబరానికి రెండు స్తంభాలువాతి వాటికి అడ్డంగా ఒకవాసంకడతారు. స్తంభానికి అలంకా రంగా కొబ్బరిఆకులు చుడతారు, అరటి స్తంభాలు ఆన్చికడతారు. అడ్డవాసానికి మామిడిఆకుల తోరణాలుకట్టి, వెలగ కాయలు, పువ్వులు, పండ్లు వేలాడతీస్తా రు. వాసానికి నడుమని ఒకఉట్టికట్టి దానిలో ఒక పెరుగుముంత పెడతారు. ఆ ఉట్టి పైకి క్రిందికి లాగడానికి గిలక (పుల్లీ) వుంటుంది. ముంతలో పెరుగు పోస్తారు, డబ్బులు వేస్తారు. గొల్లలు కృష్ణవేషం ధరించివచ్చి ఎగిరి ఆముంతని అందుకోడానికి ప్రయత్నాలుసాగిస్తారు. ఆముంత వారికి అందకుండా ఉట్టిని గిలక (పుల్లీ) సహాయంతో కొందరు పైకిలాగు తూ, క్రిందికిదింపుతూ వుంటారు. పైగా కొందరు స్తంభాల మొదట్లో గంగాళాల తో నీళ్లువుంచుకుని వాటిని వెదురు పిచి కారీ గొట్టాలతో పెరుగుబుడ్డి అందుకో బోయేవారిమీద కొడుతూవుంటారు. రం గు రంగుల బుక్కాకూడా వారిమీద కొడతారు. ఈసమయంలో కొందరు కృష్ణలీలలు పాడతారు, కృష్ణజననం, కంసవధ, దధిమథనం, రాసక్రీడ మొద లైన నాటకప్రదర్శనాల ఏర్పాటుకూడా వుండడంకలదు. చివరకు ఎగిరి పెరుగు బుడ్డిని పగలగొట్టి పెరుగుతాగడంతో ఉత్సవం ముగుస్తుంది

దక్షిణాదిని ఇది లోట్లపండగ

దక్షిణాదిని కృష్ణాష్టమి రసాభాసపు పండగగా తయారైంది. శ్రీసురవరము ప్రతాపరెడ్డిగారు ఈసందర్భంలో ఇట్లు వ్రాస్తూవున్నారు. 'దక్షిణదేశమందు గొ న్ని స్థలములందు శ్రీకృష్ణజయంతినాటి రాత్రికాలమందు కొందఱుభక్తులు దం తులుగా సంకేతితదేవతాయతనములందు జేరి తప్పక తాగి యారాత్రి కంచుకక్రీడ చేయుదురట. ఈక్రీడకు [illegible] నము. కాని వానిగ[illegible] ప్రధానములు [illegible] కన్న మనకు [illegible]

కృష్ణాష్ట[illegible] రవికెలపండగ

ఈ రవికలపండుగని ఆంధ్రవిశార[illegible] తాపీ ధర్మారావునాయుడు బి. ఏ. గా రిట్లు వర్ణిస్తున్నారు 'పండ [illegible] వాళ్లందరూ కోనేల[illegible] లూ, పురసా[illegible] తరవాత ఆడవ[illegible] గుకొనివున్న [illegible] ఒక [illegible] గా పడవేస్తారు. తరవాత మగవాళ్లు అం దరూ ప్రవేశిస్తారు. తలా ఒక్కొక్క రవికనుతీసి పట్టుకుంటారు. [illegible] టంటే — ఆరవిక ఎవరిదో ఆస్త్రీ ఆ రాత్రిఅంతా ఆమగవాడితో భోగించాలి. తెల్లవారినతరవాత ఎవరి భర్తలదగ్గిరికి వాళ్లువెళ్లి సంసారంచేసుకుంటూ ఉం టారు. వాళ్ల పాతివ్రత్యాన్ని ఈపండుగ నాటిపని యేమీపాడుచెయ్యదు. మీదు మిక్కిలి ఆపనివల్ల వాళ్ల పుణ్యం ఎక్కువ అవుతుంది'





కృష్ణాష్టమి అంతర్యాన్ని కోలుపోయి ఉట్లపండుగ, లొట్లపండుగ ఐంది

వివిధప్రాంతాల్లో కృష్ణాష్టమి

~~~~~~~~~~~~

...దేశంలో గొల్లల నగరభజన.
...శంలో కంసుడికికూడా పూజ.
మద్రాసులో పొన్నపువ్వులతో పూజ.
ఆంధ్రదేశంలో అన్నిచోట్లా ఉట్లసంబరం.
దక్షిణదేశంలో కొన్నిచోట్ల లొట్లవేడుక.

...మాలు

మనపండుగల్లో ...ష్టమైనవాటిలో కృష్ణాష్టమిఒకటి. ఇది కృష్ణుని జన్మదినోత్సవసంబంధమైనపర్వం. అగుటచే దీనిని జన్మాష్టమి అనికూడా అంటారు. కృష్ణుడు చిన్నతనంలో గోకులంలో పెరిగినాడు. అందుచేత ఈపండగని గోకులాష్టమి అని అవడంకూడావుంది. కృష్ణాష్టమిని కృష్ణజయంతి అనికూడా అంటారు.

ఈపండగ ఎల్లేర్పడినది ?

శ్రీకృష్ణుడు ద్వాపరయుగాంతమున శుక్లసంవత్సరంలో శ్రావణమాసమందు బహుళపక్షంలో రోహిణీనక్షత్రంతో కూడిన అష్టమినాడు అర్ధరాత్రివేళ మేనమామగండాన్ని పుట్టేడు. అతనిమేనమామ కంసుడు. కంసుడు రాక్షసాంశగలవాడు. అతడు లోకకంటకుడై చాలామంది రాజుల్ని చెరపెట్టేడు. కృష్ణుడు కంసుణ్ణిచంపి అతనిచే బంధింపబడిన రాజులందరినీ విడిచిపెట్టి లోకశాంతిగూర్చేడు. ఈకారణంచేత, ఇంకను కృష్ణుడు చేసిన అనేకప్రజోపకారకకృత్యాల చేత ప్రజలు కృష్ణుణ్ణి ఆరాధించడానికి ...ంచి అతని జన్మదినోత్సవం జరిపేదాన్ని ఏర్పరిచారు.

కృష్ణచరిత్ర ఎనిమిదోసంఖ్య

కృష్ణచరిత్రకు ఎనిమిదోసంఖ్యకు సన్నిహితసంబంధం కనిపిస్తూవుంది. కృష్ణుడుపుట్టింది ఎనిమిదోతిథి. దశావతారాల్లో అతనిది ఎనిమిదోఅవతారం. అతడు వసుదేవుని ఎనిమిదోకొడుకు. అతనికి పట్టమహాదేవులు ఎనమండుగురు. ఇరవైయేడు నక్షత్రాలలో నాలుగోది (ఎనిమిదిలోసగం) అయిన రోహిణి అతని జన్మనక్షత్రం. ఎనిమిదిచేత గుణింపబడగా వచ్చే పదహారువేలసంఖ్యగల గోపికలకు అతడు మనోహరుడు.

మహారాష్ట్రంలో కృష్ణాష్టమి

మహారాష్ట్రదేశంలో ఈపండగ జరపబడేవిధానం గమనింపదగింది గావుంది. కృష్ణజన్మోత్సవం దేవాలయాల్లో అర్ధరాత్రివేళ జరపబడుతుంది. హరిదాసు కృష్ణజన్మచరిత్ర గానంచేస్తాడు. పండ్రెండు గంటలుకాగా అక్కడచేరినవారు అందరూ (Gulal powder = Flour of bajri Holcus Spicatus-dyedwith a decoction of red Sandal wood) రక్తచందనంతో కలిపినపొడిని, పువ్వుల్ని మీద చల్లుకుంటూరు దేవాలయంలోని విగ్రహానికి పూజచేస్తారు. మతప్రవిష్టులైన హిందువులందరూ నాడు ఉపవాసంవుంటూరు. రాత్రి ... విగ్రహానికి లక్ష ... తోనూ, పువ్వులతోనూ ...స్తారు. భాగవతుల నృత్యగీతాల్ని చూడ్డానికి దేవాలయాలకి ప్రజలు తండోపతండాలుగా వస్తారు. కృష్ణాష్టమి వెళ్ళిన ఐదవనాడుకూడా దేవాలయాల్లో గొప్పఉత్సవం జరిపిస్తారు. చాలామంది జనం వస్తారు. వేడుకముగిసినపిమ్మట అందరికీ మిఠాయి మొదలైన ప్రసాదాలు పెడతారు. గొల్లకులంలో ఇదిగొప్పపండగ. కృష్ణుడుచిన్నతనంలో గొల్లవాళ్ళ ఇంటిలో పెరిగివున్నాడాయెను ! గోకులాష్టమినాడు మహారాష్ట్రదేశంలో ఊరూర గొల్లవాళ్ళు భజనకూటంగా కూడి వీధులవెంట 'గోవింద, గోపాల, నారాయణ, హరి' అనుకుంటూ భజనచేసుకుంటూ బయలుదేరుతారు. అప్పుడు నిండా పెరుగువున్న కుండను ఒకదాన్ని వాళ్ళ... ఇస్తారు. వాళ్ళు ఆపెరుగుఅంతా ... మీద చల్లుకుంటూరు.

మాళవదేశంలో ...ష్టమి

మాళవదేశంలో ఈనాడు మట్టితో కంసుడివిగ్రహాన్ని, కృష్ణుడివిగ్రహాన్ని చేస్తారు. వాటికి వెల్లపూస్తారు కన్ను, ముక్కు మొదలైనవి గుర్తుతెలిపేటందుకు రంగులువాడతారు. సాయంకాలం పూజాద్రవ్యాలు సేకరిస్తారు. అర్ధరాత్రివేళ హరివిజయం అను ...లోని కృష్ణజన్మఖండం చదువుతారు. పిమ్మట పై విగ్రహాలకి పూజలుచేస్తారు. కృష్ణవిగ్రహాన్ని చిన్నతొట్టిలో పడుకోబెడతారు. ఆతొట్టి ఈసందర్భానికి చేయబడిందే అయివుంటుంది. ఆఉయ్యాలని ఊపుతూ జోలపాటలుపాడతారు. ఈ ఉయ్యాల ఉత్సవం అయినపిమ్మట అందరికీ ప్రసాదంఇస్తారు. ప్రసాదంలోని ప్రధానద్రవ్యాలు పంచదార, గసగసాలు, కొబ్బరి
~~~~~~~~~~~~

౩౧-వ పేజీ తరువాయి]

లేదో 'లక్ష్మి ఎల్లావుందండి?' అంటూ విశ్వనాథం చేతులో సూట్‌కేస్‌తో నుంచునివున్నాడు. సీతమ్మ ఏమీమాట్లాడలేదు.

'లోపలికిరా' అనిమాత్రం అందేమో'ముందు సీతమ్మ, వెనకవిశ్వనాథం లక్ష్మిమంచందగ్గరికివచ్చి నుంచున్నారు. సావిట్లోపడుకున్నవారికిదేమీ తెలియదు. వారి లోకంలో వారున్నారు.

'అమ్మా! లక్ష్మీ! ఎవరోవచ్చారు చూడూ?' అంది సీతమ్మ లక్ష్మివేపు వంగి గద్గదికతో!

'ఊ' అంటూ, లక్ష్మి కళ్లు విప్పింది.

యువదంపతుల కళ్లు నాలుగూ ఒక్కమాటు కలిశాయి లక్ష్మి అటుతిరిగి పడుకుంది. సీతమ్మ ఎంత చెప్పినా విశ్వనాథం ఆరాత్రి నిద్రపోలేదు. మిగతా రాత్రంతా గంటకోమాటు మందూ, వొకసారి హార్లిక్సూ, కూడా విశ్వనాథమే పోశాడు, లక్ష్మికి

౪

మర్నాడు ఉదయం.

సుమారు ఏడుగంటలౌతుంది. ఆస్పత్రిలో డ్యూటీఉండడంచేత, పెద్దడాక్టరు వస్తారుగదా అని లేచి వెళ్లిపోయాడు, అశిస్టెంటుడాక్టరు-

'కాలకృత్యాలు తీర్చుకు ఇప్పుడే వద్దాం' అనుకుని లేచివెళ్లాడు వెంకటాచార్లు—

సీతమ్మ అల్లుడికి కాఫీకాచడంలో నిమగ్నురాలై వుంది. రాత్రి రోగిస్థితి ఎల్లావుందో అనే ఆదుర్దాతో ఆదరాబాదరా బట్టవేసుగుని హృదయపరీక్షకు వచ్చాడు జిల్లా డాక్టరు. వచ్చేటప్పుడు కొత్తయిన్‌జక్షన్లు కూడా కొన్ని పట్టుగు మరీ వచ్చాడాయన.

డాక్టరు చాలా అనుభవశాలి. పెద్దవాడు కూడాను. సాంసారికములైన కష్టసుఖాలనెన్నింటినో ఇప్పటికి అనుభవించాడాయన.

లక్ష్మిమీద ఒకవిధమయిన పుత్రికాప్రేమా, రామారావుగారిమీద జాలీ కలిసి రాత్రి ఆయన్ని నిద్రపోనివ్వలేదు. వస్తూనే డాక్టరు సరాసరి లక్ష్మిగదిలోకే వెళ్లాడు.

రామారావుగారు ఆయన వెనకాలే వెళ్లాడు, డాక్టరు లక్ష్మిని చూసి ఏంచెబుతాడో అనే ఆదుర్దాతో. రాత్రిసంగతులు డాక్టరుతో చెప్పడానికి ఆయనకు సావకాశం కుదరలేదు.

ఏకాగ్రమైన ఆలోచనతో లక్ష్మిని పరీక్షిస్తూన్నాడు డాక్టరు. వొకమారు నాడీ, వొకమారు గుండెలుగా మళ్లీ మళ్లీ పరిశీలన చేస్తున్నాడు.

ఏమీ నిశ్చయం కుదరడంలేదు.

ఏదో ఆలోచనా, ఆశ్చర్యమూ, సందేహమూ, ఆయనలో పనిచేస్తున్నట్టు ముఖకవళికల్ని బట్టి బోధపడుతోంది.

అంతలోకే డాక్టరుగారు వచ్చినట్టు తెలియడంచేత ఏంచెబుతాడో అని అక్కడికివచ్చి నుంచున్నాడు విశ్వనాథం.

'ఈ అబ్బాయి ఎవరండీ?' అ[illegible] అడిగాడు అ[illegible]గా డాక్టరు.

'మా అల్లుడండి, రాత్రి పన్నె[illegible]డుగంటల బండిలో వచ్చాడు. వె[illegible]ద్దన్న వైరిచ్చాను. అ[illegible] బయలుదేరి వచ్చాడు.' అన్నా[illegible] రామారావుగారు. డాక్టరుచే[illegible]లో స్టెతస్కోపు బల్లమీద పడే[illegible] బిగ్గరగా నవ్వుతూ నిలబడ్డా[illegible] డాక్టరు చర్య విశ్వనాథానికీ, రామారావుగారికీ, ఏమీ బోధపడడం లేదు—

'వాట్, సార్ అమ్మాయి హా[illegible]ర్టులో ఏమన్నా ఇంప్రూవ్‌మెంట్ కనబడుతోందా' అన్నారు, రామారావుగారు.

'వారంరోజులనుంచీ జబ్బులక్షణ[illegible]మేమిటో అంతుబారక సకల [illegible] వస్థపడుతున్నాను. రాత్రి[illegible] ళ్లానన్నమాటేగాని మనస్సు[illegible] యిక్కడేవుంది. ఇక్కడవచ్చే[illegible] జబ్బే లేదు, నాడి దృఢంగాను, హా[illegible] సాక్షిగాను వున్నాయి. ఒక్కనీరస[illegible] తప్పితే ఇంకేమీ దోషం కన[illegible]డు. ఏమిటో! ఇదీ అనుకుంటూ[illegible]టే, మీరీమాట చెప్పారు.[illegible] అంటూనే డాక్టరు విశ్వనాథంవే[illegible] తిరిగి 'మా రామారావు[illegible], వా[illegible]ళ్లమ్మాయిజబ్బుకి కావలస్నిడాక్టర్ని ఇంట్లోనేపెట్టుగుని మమ్మల్ని ఖం[illegible]గారెత్తించేశారు. వారంరోజులలో లక్ష్మికి సంపూర్ణారోగ్యం కలుగుతుందని నమ్ముతున్నాను. గుడ్ మార్నింగ్' అంటూ వెళ్లిపోయాడు.

కొత్త ఇంజక్షన్లు వాడలేదు!

ముక్కుపొడుం పీలుస్తే

ఒక్కచిటికెడు పొడియిస్తే చాలు

కాశ్యపుని

నత్తగుల్లపేగులోనే మంచిముత్యం పుడుతుంది. బురదలోంచే కమలంపుట్టు కొస్తుంది. అల్లాగే చెడుగులోకూడా ఒకొక్కప్పుడు మంచివుంటుంది. అదే తంతుగా వ్యసనాలలోకూడా మంచివుంటుంది. మంచినిగర్భితంచేసుకున్న వ్యసనాల్లో ముక్కుపొడిపీల్చడం అనేవ్యసనం అగ్రతాంబూలం పొందతగింది.

భక్తులికి జన్మరాహిత్యాన్నికలిగించే విష్ణుపాదాలకు ఏపెట్టెలు బేడలులేవుగాని యిహలోకంలోనే ముక్తినిచ్చేది గనుక ముక్కుపొడిని బహుజాగ్రత్తగా సుందరమైన దంతంపెట్టెల్లోను, కొమ్ము పెట్టెల్లోను, బంగారంతో పొన్నుగట్టిన మారేడుబుర్రలలోను, వెండితొడిగట్టిన చెన్నంగి కొబ్బరిబుర్రలలోను, అమ్మమ్మ వీబూదిబుర్రలాంటి కాయలలోను (ఆనబకాయలు) ఏదీ లేకపోతే మోదుపాకులలోను భద్రంచేస్తారు భక్తులు. జీవంతో వుండగానే ముక్తినిచ్చే పొడివిషయంలో బాగా భద్రంవహించడం సహజవిషయమే.

జన్మరాహిత్యంచేసి ముక్తినిపొందచేసే శంకరాచారిమతం, సాతానిమతం, సాహేబుమతం, క్రైస్తవమతం యింకా ఎన్నోరకాల మతాలున్నట్లే ముక్తినిచ్చే ముక్కుపొడిమతాలుకూడా అనేకం ఉన్నాయి. అమరాధిపతులు అరవలైనా ఆంధ్రులక్షేకులు వాటియందే జేరతారు.

ఆఫీసర్సుముక్కుపొడి, షన్ముఖం ముక్కుపొడి, రాజన్‌నశ్యం, అంబాళనశ్యం యింకా అనేకంశాఖలున్నాయి. ఈమతాలన్నిటిలోనూ అరవప్రాబల్యం హెచ్చు. ఆవెధవ అరవగోల నాకర్థమై ఏడవదు మీకు చెప్పదామంటే. కాని వాటి యోగ్యతాయోగ్యాలు వివరంగా కావాలంటే సాహుకారు సరయ్యకు వెంటనే వ్రాయండి.

శివభక్తులు, విష్ణుభక్తులు, మహమ్మదు భక్తులు, క్రైస్తవభక్తులు, వారివారికి తగిన ఫక్కీగా పూజలుచేసి ఎట్లా ముక్తి పొందుతారో, ముక్కుపొడి ఆరాధకులు కూడా సమయాసమయాలనుబట్టి తగినవిధంగా ఆరాధించి అట్లాగే ముక్తిపొందుతారు.

అయితే వెధవపుక్కపొగాకు, మిరపకాయ ముచికలుమాడ్చి తయారుచేసిన మదరాసుముక్కుపొడులు–– తాతయ్యలు మెత్తనిసున్నంవేసి చేసిన లంకాకుపొడులు ఎట్లా ముక్తినిస్తవని వతిమూర్ఖులు కొంతమంది ప్రశ్నించవచ్చు. ఆప్రశ్నకు సమాధానం చాలాసులభం. దేవుడు లేడనేవాళ్ళకు దేవునిచూపించుట ఎంత సులభమో యిదీఅంతే.

విష్ణుపాదంలో పవిత్రగంగి బయలుదేరి శివునినెత్తినపడినది. తరువాత ఆర్యావర్తమున మనలనందరినీ పవిత్రంచేస్తోంది. అట్లాగే ముక్కుపొడి తాతయ్యల నాశికారంధ్రములగుండాపోయి బ్రహ్మకపాలమును బ్రద్దలగొట్టి తిరిగి గిర్రున శ్లేష్మంతోసహా ప్రక్కనున్న ఏతుచ్ఛునిమీదనోపడి అతణ్ణి పవిత్రంచేస్తుంది.

గంగమ్మ నెత్తినఎక్కినతరువాతనే శివుడు ముష్టివాడైనాడో ఏమోగాని, ముక్కుపొడిపీల్చి నెత్తికిఎక్కించుకునే భక్తులు తప్పకుండా ఎంతగొప్పవారైనా భిక్షుకుబయలుదేరతారు. కొత్తవాడిచేతులో అయినాసరే పొడుంకాయవుంటే ప్రక్కవాడు తప్పకుండా సంబంధం కలుపుతాడు. 'తాతగారూ! ఒక్కపొడుంపట్టు' అంటూ. సిగ్గువిడియాలను చితగకొట్టేపొడి ఎంతఘనమైనదో! డబ్బుదసకాలుయిచ్చినా ఎదుటివారికృతజ్ఞత సంపాదించలేము. కాని ఒక్కచిటికెడు పొడియిస్తేచాలు ఆజన్మాంతం ఆత్మబంధువే! అందులో మరీదాతఅయితే కాయే చేతిలోపెడతాడు. కాయదొరికింతర్వాత ముక్తిఫలం దొరకడం ఎంతసేపు?

పొడుంబుర్ర రొంటినిదోపి ఖద్దరు కాలువా గమ్మత్తుగావేసి కవనంచెప్పటానికి సిద్ధమై ముక్కుపెగలని శాస్త్రులకు పొడుంప్రభావం తెలుస్తుంది. గజేంద్రుడు 'నీవేతప్ప హితపరం బెరుగ—' అనేటప్పటికి చేతిలోఏమీలేకండానే పరుగెత్తుకువచ్చిన శ్రీమన్నారాయణునిలాగు ముక్కుపెగలక సభాభవనంలో ఉక్కిరిబిక్కిరయ్యే ఘనాపాటీలు ముక్కుపొడికి నమస్కరించి చిటికెడు తీసి నాశికారంధ్రాలనిండా కూరి గ్రుడ్లు ఱ్రజేసి గుటకలుమ్రింగుతూ కాలం కొంత తోస్తారు— ఆసమయంలో అది ముక్తిదికాదా?

కవేళ కొత్తవాడై మామూలు మోతాదుకన్న ఎక్కువైతే ఘట్టిగా రెండు తుమ్ములు తుమ్ముతాడు. దానితో సభాభవనంలోనికి చక్రాయుధం వచ్చినట్లు ఆవలింతలు, తుమ్ములువచ్చి ప్రతిధ్వనిస్తాయి. ఇంకా దానిప్రభావం యొన్నాలంటే ఆలాటి ఘట్టాలలో అవస్థపడిన మావెంకటశాస్త్రీ నడగండి.

ప్రతిస్కూల్లోను, కాలేజీలోను ముక్తిదాయకమైన తారకమంత్రంలాంట పొడుం తెలుగుమాష్టర్లసొమ్మని చెప్పాలి. శృంగారరసఘట్టాలు వర్ణించవలసివస్తే ఆక్లాసులో శృంగారవతులెవరైనా వుంటే తప్పకుండా పొడుంపట్టు బిగించకమానరు. కుర్రకుంకలు అక్కరలేని అర్థాలుకూడా ఆడుగుతారు ఆలాంటప్పుడు. బక్కయెద్దుకు ముల్లకోలవ్వర వతుగా మొద్దుబారిపోయిన విద్యార్థుల బుద్ధిని లేపటానికి ముక్కుపొడుం చాల ఉపయోగకారి. కాని ఓపికలేని యొత్తు నెంత

ముక్కుపొడుం పీలిస్తే

ఒక్క చిటికెడు పొడియిస్తే చాలు

కాశ్యపుని

వత్తగుల్ల పేగులో[illegible] మంచిముత్యం పుడుతుంది. బురదలోంచే కమలంపుట్టు కొస్తుంది. అల్లాగే చెడుగులోకూడా ఒకొ్కక్కప్పుడు మంచివుంటుంది. అదే తంతుగా వ్యసనాలలోకూడా మంచివుంటుంది. మంచినిగర్భితంచేసుకున్న వ్యసనాల్లో ముక్కుపొడిపీల్చడం ఆ నేవ్యసనం అగ్రతాంబూలం పొందతగింది.

భక్తులికి జన్మరాహిత్యాన్నికలిగించే విష్ణుపాదాలకు ఏపెట్టెలు బేడలు లేవుగాని యిహలోకంలోనే ముక్తినిచ్చేది గనుక ముక్కుపొడిని బహుజాగ్రత్తగా సుందరమైన దంతంపెట్టెల్లోను, కొమ్ముపెట్టెల్లోను, బంగారంతో పొన్నుగట్టిన మారేడుబుర్రలలోను, వెండితొడిగట్టిన చెన్నంగి కొబ్బరిబుర్రలలోను, అమ్మమ్మ వీబూదిబుర్రలాంటి కాయలలోను (అనబకాయలు) ఏదీ లేకపోతే మోదుపాకుల లోను భద్రంచేస్తారు భక్తులు. జీవంతో వుండగానే ముక్తినిచ్చే పొడివిషయంలో బాగా భద్రంవహించడం సహజవిషయమే.

జన్మరాహిత్యంచేసి ముక్తినిపొందచేసే శంకరాచారిమతం, సాతానిమతం, సాహేబుమతం, క్రైస్తవమతం యింకా ఎన్నోరకాల మతాలున్నట్లే ముక్తినిచ్చే ముక్కుపొడిమతాలుకూడా అనేకం ఉన్నాయి. ఆమతాధిపతులు అరవలైనా ఆంధ్రులక్షేకులు వాటియందే జేరతారు.

ఆఫీసర్సుముక్కుపొడి, షణ్ముఖం ముక్కుపొడి, రాజన్ నశ్యం, అంబాళ నశ్యం యింకా అనేకంపేరులున్నాయి. ఈమతాలన్నిటిలోనూ అరవప్రాబల్యం హెచ్చు. ఆ వెధవ అరవగోల నాకర్థమై ఏడవదు మీకు చెపుదామంటే. కాని వాటి యోగ్యతాయోగ్యాలు వివరంగా కావాలంటే సాహుకారు సరయ్యాకు వెంటనే వ్రాయండి.

శివభక్తులు, విష్ణుభక్తులు, మహమ్మదు భక్తులు, క్రైస్తవభక్తులు, వారివారికి తగిన ఫక్కీగా పూజలుచేసి ఎట్లా ముక్తి పొందుతారో, ముక్కుపొడి ఆరాధకులు కూడా సమయాసమయాలనుబట్టి తగిన విధంగా ఆరాధించి అట్లాగే ముక్తిపొందుతారు.

అయితే వెధవ కుక్కపొగాకు, మిరపకాయ ముచికలుమాడ్చి తయారుచేసిన మదరాసుముక్కుపొడులు — తాతయ్యలు మెత్తనిసున్నంవేసి చేసిన లంకాకుపొడులు ఎట్లా ముక్తినిస్తవని వతిమూర్ఖులు కొంతమంది ప్రశ్నింపవచ్చు. ఆప్రశ్నకు సమాధానం చాలాసులభం. దేవుడు లేడనేవాళ్ళకు దేవునిచూపించుట ఎంత సులభమో యిదీఅంతే.

విష్ణుపాదంలో పవిత్రగంగ బయలుదేరి శివునినెత్తినపడినది. తరువాత ఆర్యావర్తమున మనలనందరినీ పవిత్రంచేస్తోంది. అట్లాగే ముక్కుపొడి తాతయ్యల నాశికారంధ్రములగుండాపోయి బ్రహ్మకపాలమును బ్రద్దలగొట్టి తిరిగి గిర్రున శ్లేష్మంతోసహా ప్రక్కనున్న ఏతుచ్ఛునిమీద నోపడి అతణ్ణి పవిత్రంచేస్తుంది.

గంగమ్మ నెత్తినఎక్కినతరువాతనే శివుడు ముష్టివాడై నాడోఏమోగాని, ముక్కుపొడిపీల్చి నెత్తికిఎక్కించుకునే భక్తులు తప్పకుండా ఎంతగొప్పవారైనా భిక్షుకుబయలుదేరతారు. కొత్తవాడిచేతులోఅయినాసరే పొడుంకాయవుంటే ప్రక్కవాడు తప్పకుండా సంబంధం కలుపుతాడు. 'తాతగారూ! ఒక్కపొడుంపట్టు' అంటూ. సిగ్గువిడియాలను చితగకొట్టేపొడి ఎంతఘనమైనదో! డబ్బుదసకాలుయిచ్చినా ఎదుటివారికృతజ్ఞత సంపాదించలేము. కాని ఒక్కచిటికెడు పొడియిస్తేచాలు అజన్మాంతం ఆత్మబంధువే! అందులో మరీదాతఅయితే కాయే చేతిలోపెడతాడు. కాయదొరికింతర్వాత ముక్తిఫలం దొరకడం ఎంతసేపు?

పొడుంబుర్ర రొంటినిదోపి ఖద్దరు శాలువా గమ్మతుగావేసి కవనంచెప్పటానికి సిద్ధమై ముక్కుపెగలని శాస్త్రులకు పొడుంప్రభావం తెలుస్తుంది. గజేంద్రుడు 'నీవేతప్ప హితపరం బెరుగ—' అనేటప్పటికి చేతిలోఏమీలేకండానే పరుగెత్తుకువచ్చిన శ్రీమన్నారాయణుని లాగు ముక్కుపెగలక సభాభవనంలో ఉక్కిరిబిక్కిరయ్యే ఘనాపాటీలు ముక్కుపొడికి నమస్కరించి చిటికెడు తీసి నాశికారంధ్రాలనిండా కూరి గుర్రజేసి గుటకలుమ్రింగుతూ కాలం కొంత తోస్తారు— ఆసమయంలో అది ముక్తినిచ్చేదికాదా?

ఒకవేళ కొత్తవాడై మామూలు మోతాదుకన్న ఎక్కువైతే ఘట్టిగా రెండు తుమ్ములు తుమ్ముతాడు. దానితో సభాభవనంలోనికి చక్రాయుధం వచ్చినట్లు ఆవలింతలు, తుమ్ములువచ్చి ప్రతిధ్వనిస్తాయి. ఇంకా దానిప్రభావం యోన్నాలంటే అలాటి ఘట్టాలలో అవస్థపడిన మా వెంకటశాస్త్రి నడగండి.

ప్రతిస్కూల్లోను, కాలేజీలోను ముక్తిదాయకమైన తారకమంత్రంలాంటి పొడుం తెలుగుమాష్టర్లసొమ్మని చెప్పాలి. శృంగారరసఘట్టాలు వర్ణించవలసివస్తే ఆక్లాసులో శృంగారవతులెవరైనా వుంటే తప్పకుండా పొడుంపట్టు బిగించక మానరు. కుర్రకుంకలు అక్కరలేని అర్థాలుకూడా అడుగుతారు అలాంటప్పుడు. బక్కయెద్దుకు ములకోల[illegible] వతుగా మొద్దుబారిపోయిన విద్యార్థుల బుద్ధిని లేపటానికి ముక్కుపొడుం చాల ఉపయోగకారి. కానీ ఓపికలేని యెద్దు నెంత

[౫-౮ పేజీ తరువాయి]

లేదో ' లక్ష్మి ఎల్లావుందండి ?' అంటూ విశ్వనాథం చేతులో సూట్ కేస్ తో నుంచునివున్నాడు. సీతమ్మ ఏమీమాట్లాడలేదు.

'లోపలికిరా' అనిమాత్రం అందేమో'ముందు సీతమ్మ వెనకవిశ్వనాధం లక్ష్మిమంచందగ్గరికివచ్చి నుంచున్నారు. సావిట్లోపడుకున్న వారి కిదేమీ తెలియదు. వారి లోకంలో వారున్నారు.

'అమ్మా! లక్ష్మీ! ఎవరోవచ్చారు చూడూ?' అంది సీతమ్మ లక్ష్మివేపు వంగి గద్గదికతో!

' ఊ ' అంటూ, లక్ష్మి కళ్లు విప్పింది,

యువదంపుతుల కళ్లు నాలుగూ ఒక్కమాటు కలిశాయి లక్ష్మి అటుతిరిగి పడుకుంది. సీతమ్మ ఎంత చెప్పినా విశ్వనాథం ఆరాత్రి నిద్ర పోలేదు. మిగతా రాత్రంతా గంటకోమాటు మందూ, వొకసారి హార్లిక్సూ, కూడా విశ్వనాథమే పోశాడు, లక్ష్మికి

౪

మర్నాడు ఉదయం.

సుమారు ఏడుగంటలౌతుంది. ఆస్పత్రిలో డ్యూటీఉండడంచేత, పెద్దడాక్టరు వస్తారుగదా అని లేచి వెళ్లిపోయాడు, అశిస్టెంటుడాక్టరు-

'కాలకృత్యాలు తీర్చుకు ఇప్పుడే వద్దాం' అనుకుని లేచివెళ్లాడు వెంకటాచార్లు——

సీతమ్మ అల్లుడికి కాఫీకాచడంలో నిమగ్నురాలై వుంది. రాత్రి రోగిస్థితి ఎల్లావుందో అనే ఆదుర్దాతో ఆదరాబాదరా బట్టవేసుగుని హృదయపరీక్షకు వచ్చాడు జిల్లా డాక్టరు. వచ్చేటప్పుడు కొత్తయింజక్షన్లు కూడా కొన్ని పట్టుగు మరీ వచ్చాడాయన.

డాక్టరు చాలా అనుభవశాలి. పెద్దవాడు కూడాను. సాంసారికములైన కష్టసుఖాలనెన్నింటినో ఇప్పటికి అనుభవించాడాయన.

లక్ష్మిమీద ఒకవిధమయిన పుత్రికాప్రేమా, రామారావుగారిమీద జాలీ కలిసి రాత్రి ఆయన్ను నిద్రపోనివ్వలేదు. వస్తూనే డాక్టరు సరాసరి లక్ష్మిగదిలోకే వెళ్లాడు.

రామారావుగారు ఆయన వెనకాలే వెళ్లాడు, డాక్టరు లక్ష్మినీ చూసి ఏంచెబుతాడో అనే ఆదుర్దాతో. రాత్రిసంగతులు డాక్టరుతో చెప్పడానికి ఆయనకు సావకాశం కుదరలేదు.

ఏకాగ్రమైన ఆలోచనతో లక్ష్మిని పరీక్షిస్తూన్నాడు డాక్టరు. వొకమారు నాడీ, వొకమారు గుండెలుగా మల్లీ మల్లీ పరిశీలన చేస్తున్నాడు.

ఏమీ నిశ్చయం కుదరడంలేదు.

ఏదో ఆలోచనా, ఆశ్చర్యమూ, సందేహమూ, ఆయనలో పనిచేస్తున్నట్టు ముఖకవళికల్ని బట్టి బోధపడుతోంది.

అంతలోకే డాక్టరుగారు వచ్చినట్టు తెలియడంచేత ఏంచెబుతాడో అని అక్కడికివచ్చి నుంచున్నాడు విశ్వనాథం.

'ఈ అబ్బాయి ఎవరండీ?' అని అడిగాడు ఆశ్చర్యంగా డాక్టరు.

'మా అల్లుడండి, రాత్రిపన్నెండుగంటల బండిలో వచ్చాడు. పొద్దున్న వైరిచ్చాను. అంతలోనే బయలుదేరి వచ్చాడు.' అన్నారు రామారావుగారు. డాక్టరుచేతులో స్టెతస్కోపు బల్లమీద పడేసి బిగ్గరగా నవ్వుతూ నిలబడ్డాడు. డాక్టరుచర్య విశ్వనాధానికీ, రామారావుగారికీ, ఏమీ బోధపడడం లేదు——

- 'వాట్, సార్ అమ్మాయి హార్టులో ఏమన్నా ఇంప్రూవ్ మెంటు కనబడుతోందా' అన్నారు, రామారావుగారు.

'వారంరోజులనుంచీ జబ్బులక్షణమేమిటో అంతుచిక్కక సకల అవస్థపడుతున్నాను. రాత్రి [illegible] ల్లానన్నమాటేగాని మనస్సంతా యిక్కడేవుంది. ఇప్పుడు చూస్తే జబ్బే లేదు, నాడి దృఢంగాను, హృత్సాఫీగాను వున్నాయి. ఒక్కనీరసం తప్పితే ఇంకేమీ దోషం కనపడదు. ఏమిటా! ఇదీ అనుకుంటూంటే, మీరీమాట చెప్పారు' అని అంటూనే డాక్టరు విశ్వనాథంవేపు తిరిగి 'మా రామారావుగారు, వాళ్లమ్మాయిజబ్బుకి కావలస్నిడాక్టర్ని ఇంట్లోనే పెట్టుగుని మమ్మల్ని ఖంగారెత్తించేశారు. వారంరోజులలో లక్ష్మికి సంపూర్ణారోగ్యం కలుగుతుందని నమ్ముతున్నాను. గుడ్ మార్నింగ్' అంటూ వెళ్లిపోయాడు.

కొత్త ఇంజక్షన్లు వాడలేదేం!

ముక్తి కలిగితీరుతుంది

ఆజన్మాంతం ఆతడు ఆత్మబంధువే.

హాస్యవ్యాసం

పొడిచినా తోక్కవూపడంతప్ప అడుగు ముందుకు వేయడు. అదేపనిగా పొడుస్తే మొద్దబారి పడుకుంటుంది. ఆముల్లుపోటు కన్నా ఘాటుగా పనిచేసేది ముక్కుపొడి. అందుకే అసలు సరుకు లేకపోయినా తెలుగులో పిల్లలకు మార్కులు పూర్తిగా కోసేయడు. నేర్చుకొన్న మాష్టర్లు ఘాటైన పొడిని ఆరాధిస్తారు.

పొడుంయొక్క ప్రభావం తెలుసుకొన్న ప్రముఖులు- రెండో పెళ్ళి చేసుకున్న కొందరు తాతయ్యలు- చిన్నభార్యలతో చిక్కులు పడలేక దానిని కొలుస్తారు.

కొత్తగిత్తను బండికడితే గంతులేసినట్లు కొత్తలో పొడుంభక్తులయ్యే వారందరూ గంతులేస్తారు. అది ముక్తిసంబంధమైన ఆవేశం. తాతాచారిగారి ముద్ర పొందేటప్పుడు యెంత హాయిగా వుంటుందో ముక్కుపొడి తొలిపట్టు పీలిస్తే అంత హాయిని కలిగిస్తుంది. కళ్లు నీళ్ళపర్యంతం అవుతుంది. ముక్కుపొడి భక్తుల ముక్కుయొక్క అహం అనగా శక్తి కుంటుపడిపోతుంది. అందులో అది మంచిచెడ్డలకు అతీతమై ఏకంపులోనైనా వీరవిహారం సలపగలుగుతుంది. కనుక ముక్కుపొడుం పీల్చేవాడు వాసన అనే నరకానికి అతీతుడై ముక్తిపొందుతాడు.

కథ తెలియకుండా గజ్జెకట్టి గంతులేసే హరిదాసులకు, ఓపికలేని నటనటీబృందాలకు, పడ[illegible]పెళ్ళాల ముసలి మొగుళ్లకు—ఆకంపులో భార్యలుపడే బాధ కేంలెండి, ఆడ[illegible]ద కదా మొగవాని దృష్టిలో—ధనంపోతుఫేసి రాత్రిళ్లు నిద్రాదేవతకు లొంగిపోతామేమోనని భీతిచెందేవారికి ముక్కుపొడి తప్పకుండా ముక్తినిస్తుంది. అవస్థాభేదం కలిగించటమేకదా ముక్తి అంటే!

ట్రాములలోను, రైళ్లలోను, బస్సులలోను నిద్రపోయే ప్రముఖులకు, ప్రక్కను కూర్చున్న ఏదేవుడైనా ముక్కుపొడి కొంత గాలిలో వదిలితేనే ముక్తి. లేకపోతే టికెట్టు ఒప్పుకొనే స్థలం దాటిపోయి కండక్టరుతో గుంజులాడక తప్పదు. ఇట్టి ఇహలోకసంబంధమైన గుంజులాటల్ని లేకుండా ముక్తినిచ్చేది ముక్కుపొడే.

ముక్కుపొడి నీచమైందని తోసేస్తారేమో. చూడండి బస్సులోను, ట్రాములోను, రైళ్లలోను చుట్టలు కాల్చకూడదని అక్షరరూపంలో వుంది గాని పొడుం పీల్చకూడదని వుందా! యెంచేత! దానిని పెద్దపెద్దవారే ఆరాధిస్తారు గనుక. జడ్జీలు మెత్తని కుర్చీలో చల్లని పంకాక్రింద కూర్చుని నిద్రదేవతకు లోనై కేసు వినీ వినక తీర్పులు చెప్పకుండా, కండ్లను మూసుకోనివ్వకుండా, నరాలను చురుకుచేసి కంట్లో వత్తివలె పనిచేసి వారి గౌరవం కాపాడి ముక్తినిచ్చేది ముక్కుపొడే అగుట అందరికీ తెలిసిన విషయమే. జడ్జీల ముక్తికే ఇది కారణం అవుతూందన్నప్పుడు వాళ్లముందే చేతులుకట్టుకు నిలుచుని వాగే ప్లీడర్లకు కూడా ఇదే ముక్తిదేవత అని వేరే పేర్కొనక్కరలేదు.

ముక్కుపొడి తన భక్తుల్ని అసహ్యించుకోవడం అనే మహాపాతకానికి దూరమైనవారిగా చేస్తుంది. కల్లుత్రాగేవాళ్లు కూడా ఒకడు త్రాగిన ముంతతో యింకోడు త్రాగడు. అసహ్యించుకుంటాడు. ముక్కుపొడి భక్తులికి ఇట్టి అసహ్యాలు లేవు. చి[illegible]లో యెన్నోసా తాకి భావనచేసిన, బంగారుపొన్ను వే మారేడికాయ చూస్తేచాలు భాగస ములు కావడానికి చేయిజాపుతా పొడుంకాయ కనిపిస్తే చాలు బె ముక్కుకి ఈగలు ముసిరినట్లు మనుష లు మూగుతారు. ముక్తినిచ్చే వస్తువు పిస్తే జనం యెట్లా మూగకుండా టారు?—

కేన్వాసర్లకు అది వైరాగ్య చిటిక పనిచేస్తూ, ముక్తినిస్తుంది అంటే అ యోక్తి కానేరదు. శివుడు పిసరంత లకూటవిషాన్ని మ్రింగి గొంతులోనే ట్టుకున్నాడు. కాని పొడుంభక్తులు తి లాదిగా పొడుమును ముక్కుతో పీల్చి గు డెలనిండా నిలవచేసుకుంటున్నా బట్టి ఆ ఆదివైరాగికన్న వీరు ఘనుల చెప్పాలి.

ఇక ముక్కుపొడి కొన్నికొన్ని సం యాలలో సంసారంలోని మర్యాదా డా రక్షిస్తుంది. కాఫీపొడికి బదులు వాడబడి సంసారులమర్యాదల్ని ము పొడి కాపాడిన ఘట్టాలు చాలా న్నాయి.

ముక్కుపొడి యింట్లో వుంటే కాఫీపొ లేని క్లిష్ట సమయాలలో అవసరాని అడ్డుపడి అక్కరకొస్తుంది. అవసరాని అడ్డపడి అక్కరతీర్చేది ముక్తిపదా మేగా.

మానవజీవితంలో కలిగే కొన్ని క్లి ఘట్టాలనుండి భక్తుల్ని రక్షించే యీవ్య సనం ఆరాధింపతగ్గది, అవలంబింపతగ్గది. చుట్టతాగేవారి కన్నా, సిగరెట్టుతా వారికన్నా ముక్కుపొడుం భక్తులికి గౌ రవం అధికం కాబట్టిన్నీ- ముక్కుపొడు భక్తులు ఆదిభిక్షువు అపారయశాన్ని కూడా అపహరింపగల అపూర్వభిక్ష వులు కాబట్టిన్నీ దేశంమీద ప్రతిఒక్క ప్రాణీ ముక్కుపొడుం భక్తులు కావాలనీ అందుమూలాన్ని ముక్తులు కావాలనీ కోరుతూవున్నాను.

౪-౪ పుట తరువాయి]

కాబట్టే ప్రధాని ఏనాడో వదిలేసిన ప్లీడరీ మళ్ళీ ప్రారంభించి వారితరఫున వకాల్తీ పుచ్చుకున్నారు.

మంచి అందమైన చెట్టుమీద కూడా ఎండుటాకులు వుంటాయి. ఆ ఆకుల్ని రాల్చేయమని మీరు నన్ను అడగకూడదు. వచ్చే ఆకురాలు కాలంలో అవేరాలిపోతాయి. జీవితం మంచిచెడ్డల ధప్పళం. మనలో ప్రతివాడూ కొద్దో గొప్పో వేదాంతి కావాలి. —అనంతపురం.

వేదాంతిఐ వేపకాయంతవిభూతి రాసుకుని ఆకురాలు కాలంవచ్చేవరకు ఆకాశంవేపు చూస్తూవుండాలి. ఈలోపుగా ఇతడే రాలిపోతే.

బాపల ఇళ్లల్లో మాంసం మీకు కనిపించనట్లుగానే హిందూ దేశంలో లంచగొండితనం కనిపించకుండా వుండాలి. —బళ్లారి ఉ.

వర్ణాంతరవివాహాలు వచ్చిన తరవాతకూడా బ్రాహ్మల ఇళ్లలో మాంసం దొరకటంలేదనడం ఒప్పుతుందా? ఇంతకీ మంగుళూరు, బెంగాల్ బ్రాహ్మలుమత్స్యభుక్కులు. మత్స్యాలవి మాంసంకాదా!

పోలీసుస్టేషన్లు మననాగరికతకు ధర్మామీటర్లు. పోలీసుస్టేషన్లు విస్తరించి వుండడం మంచిదికాదు. —కడప ఉపన్యాసం.

పోనీ ధర్మామీటర్లైనా విస్తరించి వుండవచ్చా?

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ బయటి సంస్థ. అది చెప్పినంతా మీ మెడికల్ కాలేజీకి చేయలేము. —విశాఖపట్టణం ఉపన్యాసం.

బయటివాళ్లకు బాగుపడమని చెప్పడానికి కూడా అధికారం లేదా?

నేనీ పరిపాలన వదలిపెట్టిపోవచ్చు. ఇదంటే నా కిష్టంలేదు. —కడప ఉపన్యాసం.

మొదటినుంచీ ఆచార్యులవారు ఇట్లా అంటూనే వున్నారు

ఇంగ్లాండుకు రాయబారం వెళ్లడమే కనుక ఒప్పుకోబడే పక్షంలో, మీతరఫున రాయబారం వెళ్లే వారిలో నేను కావలిస్తే అగ్రగణ్యుణ్ణి ఔతాను. —బందరు ఉ.

సంతోషం. కాని అసలు వార్థాదేముడు వరం ఇవ్వలేదుగా.

తెలుగు చాలా మృదుమధురమైనభాష. అది మా అరవచెవులకెంతో వినసొంపుగా వుంటుంది. —ఏలూరు ఉపన్యాసం,

ఈమాధుర్యం తెలుసుకోడానికే ఆచార్యులవారు తమ తలిదండ్రులు మాట్లాడిన, తమను ఎత్తుకొనిన దాది మాట్లాడిన తెనుగును మరిచి తమిళాన్ని చేపట్టారు.

మేముచేసే మంచి చెడ్డల గురించి ఇపుడు మీరు ఎంతమాత్రం విమర్శించరాదు. మేమీ కార్యభారం మరి ఒకరినెత్తిని పెట్టినతరువాత అప్పుడు మామంచి చెడ్డల్ని విమర్శింపుడు. —ఏలూరు ఉ.

ఇట్టికోరిక మరి యేప్రజాప్రభుత్వపు ప్రధాని ఐనా కోరిన నిదర్శనాలు చరిత్రకు తెలిసివున్నాయా?

కూరలో ఆవపిండివేస్తే ఆకూరరుచిచెడదు. పైగా అది ఎక్కువరుచిగా వుంటుంది. అదేప్రకారం హిందీవల్ల మాతృభాష అభివృద్ధి ఔతుంది. —కడప ఉపన్యాసం.

ఆవపెట్టిన కూరకు రుచి హెచ్చడం నిజమేకాని ఆకూరనుఅన్నప్రాశననాడే పిల్లలకు పెడితే ఏమౌతుంది? చిన్నతనంలోనే హిందీని విద్యార్థులనెత్తిని రుద్దితే—ఎట్లా!

నేను ప్రధానమంత్రినవేసంగతి బాగా మగవాళ్ళకన్న ఆడవాళ్ళకే తెలుసును. —కడప ఉపన్యాసం.

కారణం ఆడవాళ్లు విశేషవిద్యావంతులు కాకపోవడమే ఐవుండాలి.

పూర్వకాలమున నబాబులు పెక్కుమందిని వివాహమాడెడివారు. ఆనబాబులు ప్రతిభార్యను తృప్తిచెందించలేకుండిరి. అలాగునే మంత్రులును ప్రజలనందరిని తృప్తిపరుపజాలరు. —కర్నూలు ఉప.

పోనీ ఈవిషయంలోనేనా కాంగ్రెసుమంత్రులు నబాబులు ఐనందుకూ, వారికి నబాబుదర్జావచ్చినందుకూ సంతోషించాలి.

వానదేవుడే కొన్నిచోట్ల ఎక్కువగా, కొన్నిచోట్ల తక్కువగా కురిపిస్తాడు. ఒకజిల్లాకు ఎక్కువద్రవ్యం ఖర్చుపెట్టబడిందనీ, ఒకజిల్లాకు తక్కువద్రవ్యం ఖర్చుపెట్టబడిందనీ మీరు అసూయపడకూడదు. సహనగుణం దేశాభివృద్ధికి అత్యావసరం. —కర్నూలు ఉపన్యాసం.

దేశాభివృద్ధికి అత్యావసరమైన ఈసహనగుణాన్ని తెలుగుజిల్లాలు పదకొండూ ముఖ్యంగానూ, ముందుగానూ నేర్చుకోవాలి.